మీ ఇంటికి దూరంగా వున్నా స్వంత ఇంటిలో వున్నట్లు
అనుభూతిని కల్గించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(ఉన్నత శ్రేణికి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
అన్నిచోట్లకు దగ్గరగా నగరమధ్యన వున్నది.
అతి సముచితమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B. N. P.)

Reg No H 634 200669 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ పెన్నులకు చాలా మంచి
తయారు చేయువారు:
Research Chemical Laboratories
Madras-4 Bangalore-3, New Delhi-1
REGHLAB'S Iris INK

సంపుటి 3 హైదరాబాద్, మంగళవారం 20-5-1958 సంచిక 303

పార్టీ విశ్వాసాన్ని కోరాలని పంజాబ్ ముఖ్యమంత్రికి తాఖీదు

—:(*):—

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, మే 19

జూన్ 6 వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీని సమావేశ పరచి అందులో తన నాయకత్వంపై విశ్వాసాన్ని కోరవలసిందిగా కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఈరోజున పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను ఆదేశించినది.

ముఖ్యమంత్రిపై లెజిస్లేచర్ పార్టీలోని ఒక వర్గంవారు మోపిన అరోపణలనుగూర్చి బోర్డు సాకుచర్చించి పరిపాలనలో అవినీతి కొనసాగుతున్నట్టుగా ముఖ్య మంత్రిపై నేరం అరోపించటానికి ఆధారం ఎంతమాత్రం లేదని వారు అన్నారు.

ఐతే ఆయనకు టుటీకులు, లేదా సహచరులు కొందరు కొన్ని అక్రమాలు సాగించినట్టుగా మోపబడిన అరోపణల విషయంలో మట్టుకు, ముఖ్య మంత్రికి అనంగతి వ్యక్తిగతంగా తెలియక పోయినప్పటికీ ఆయన పిర్యాహిస్తున్న పదవి దృష్ట్యా కొంత వరకు ఆయనను బాధ్యుడుగానే ఎంచాలని బోర్డు వారు అన్నారు.

పరిపాలనకు సంబంధించిన విషయాలలో కొన్ని కొన్ని లోట్ల కట్టుబాటులను పక్షముగా పాటించకపోవటం జరిగినదని కూడా బోర్డు వారు అభిప్రాయపడ్డారు.

పై విషయాలన్నిటినీ బోర్డువారు నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అవసరం అని భావించినట్లయితే తాను రాజీనామా ఇవ్వటానికి సిద్ధమేనని ప్రతాప్‌సింగ్ కైరాన్ తెలియజేసినట్టుకూడా ఆ ప్రకటనలో వెల్లడించబడినది.

ఐతే అందరు అంగీకరించేటి, తిరస్కరించేటి బాధ్యత తమది కాదని, ముఖ్య మంత్రిగా కైరాన్ నాయకత్వంలో విశ్వాసం ఉన్నట్టు లేదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీవారే తెల్పారని, బాధ్యత అందుకు గాను జూన్ 6వ తేదీన లెజిస్లేచర్ పార్టీలోని కాంగ్రెస్ సభ్యులంతా సమావేశం కావాలని బోర్డు వారు ఆ ప్రకటనలో విస్పష్టంచేసారు.

చండీఘర్‌లో జూన్ 6వ తేదీన జరిగే అసమావేశానికి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ అబ్జర్వర్‌గా వస్తారు. పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వ్యవహారాలను గూర్చి వివిధ వర్గాలవారితో ఇంచుమించు గత నెలరోజులపైగా చర్చలు, సంప్రదింపులు సాగించిన అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిన్నటిదినం తన తీర్పును ప్రాయపరచినది. చర్చలలో వివిధ వర్గాలవారు హైకమాండ్ నిర్ణయమును సంపాదించటానికి శాయశక్తులాయత్నించారు కైరాన్ వ్యతిరేక వర్గానికి మాజీ మంత్రి శ్రీ ప్రబోధ్ చంద్ర నాయకత్వం వహించారు.

హైకమాండ్ వారికి అందజేసిన సమాధానంలో ముఖ్య మంత్రి కైరాన్ తనపై మోపబడిన అరోపణలన్నీ నిరాధారమైనవని ఖండించారు.

కైరాన్‌పై మొత్తం 25 అరోపణలు మోపబడ్డాయి. పార్లమెంటరీ బోర్డు తన ప్రకటనలో వాటిని ఈ విధంగా అరోపించినది.

(1) అవినీతిని ప్రోత్సహించడం (2) బంధువులు, స్నేహితుల నిమిత్తం అధికారాలను దుర్వినియోగ పర్చటం. (3) పరిపాలనలో అక్రమాలు.

అవినీతిని ప్రోత్సహించటానికి సంబంధించిన అరోపణల్లో ట్రాన్స్‌పోర్టు పర్మిట్లు, రాజకీయ బాధితులనిధి మొదలైన వాటిని ముఖ్యమంత్రి తన అభిమతుల కోసం, ఎక్కువ వినియోగించాడనీ, తద్వారా హరిజన శాసన సభ్యులను తనవైపు త్రిప్పుకోవటానికి ప్రయత్నించాడనీ పేర్కొనబడినది. పై అరోపణల్లో వేటికీ ఆధారంలేదనీ కొన్ని పూర్తిగా అవాస్తవం అనీ రుజువైనవనీ బోర్డువారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

బంధువులు, స్నేహితుల నిమిత్తం అధికారాలను దుర్వినియోగం చేశాడన్న అరోపణలను గూర్చి ప్రస్తావించి ఒక వ్యక్తిపై పెట్టిన కేసును ఉపసంహరింపజేయటం కస్టమ్స్, అధికారులనే అరెస్టు చేయబడిన ఒక ప్రభుత్వోద్యోగి సస్పెన్షన్‌ను రద్దు చేయటం మొదలైన చర్యలు "అక్రమాలకిందికి వస్తాయని", వాటిలో కొన్ని జుబ్బువు కావటం కూడా జరిగిందనీ బోర్డువారు అన్నారు.

పరిపాలనలో అవకతవకలకు సంబంధించిన అరోపణలను ప్రస్తావించి ఆయా భాగాలు నల్లమందు చట్టం క్రింద కుల్వంత్ రాయ్ అనే వ్యక్తిపై పెట్టబడిన

(మిగతా 4వ పేజీలో)

దాకీ ప్రాంతంపై తిరిగి పాక్ దళాల కాల్పులు

పిల్లూర్, మే 19

దాకీ ప్రాంతంలో బాగా జన సమర్థం గల ఖాళీకొండ జాతి వారి గ్రామమైన ఉమ్ సింగ్‌పై పాకిస్తాన్ దళాలు నేడు తిరిగి కాల్పులు జరిపినవి.

మెషీన్ గన్‌లతో జరిపిన ఈ కాల్పుల ఫలితంగా ఖాళీలోని అత్యవసర పిల్బాక్సు మినహా తక్కిన జనాభాను సురక్షిత ప్రదేశాలకు తరలించవలసి వచ్చినది.

త్రిపోలీ పట్టణంలో తీవ్ర పోరాటం

లీబియా, మే 19

విప్లవ వాదుల దళాలతో 7 గంటల పాటు యుద్ధం జరిపిన అనంతరం ఉత్తర లిబియాలోని మూడవ కేంద్ర మైన త్రిపోలీ పట్టణంలో శాంతిభద్రతలు తిరిగి నెలకొనినట్లు తెలియవస్తున్నది.

ఈ విషయానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడలేదు కాని విప్లవ వాదులలో 40 మంది మరణించినట్టు అనేక మంది గాయపడినట్లు అనధికార వార్తల ద్వారా తెలుస్తున్నది.

లీబియాలో వారం రోజుల క్రితం ప్రారంభమైన సమ్మె ఇంకా కొనసాగుతున్నది. దుకాణాలు దాదాపు అన్నీ మూసి వేయబడినవి.

ఇది ఇలా ఉండగా, లీబియా పొరుగు ప్రాంతంలో నేడు ఉదయం ఒక పెద్ద పేలుడు సంభవించ జరిగింది. అయితే ఎవరికీ ఎట్టి హాని జరగలేదు. ఈ విధంగానే తుపాకులతో చప్పుళ్లు కూడా వినవచ్చినవి. కాని ప్రాణ నష్టం జరిగినట్టు వార్త లేమీ వినరాలేదు.

దేవీకుళం ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

తిరువనంతపురం, మే 19

దేవీకుళం ద్విసభ్య నియోజక వర్గంలో ఖాళీ అయిన స్థానం నుంచి కేరళ శాసన సభకు జరిగిన ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి రోసమ్మా పున్నూస్ గెలుపొందినట్టు అధికారికంగా నేడు ప్రకటించబడినది.

ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నవి: ఓటర్ల సంఖ్య: 1,30,317. పోలైన ఓట్లు: 1,10,558. శ్రీమతి రోసమ్మ పున్నూస్ (కమ్యూనిస్టు) 55,819; శ్రీ టి. కైనాయర్ (కాంగ్రెస్) 48,780; శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం (స్వతంత్ర) 640; శ్రీ డోమినిక్ (స్వతంత్ర) 648. లెల్లని ఓట్లు 2,402

దేవీకుళం ద్విసభ్య నియోజకవర్గంలోని జనరల్ స్థానాన్ని గడిచిన ఎన్నికలో పై అభ్యర్థియే గెలుచుకొన్నప్పటికీ తరువాత ఎన్నికల ట్రిబ్యునల్ దీని రద్దుచేయటం వలన ఈ ఉపఎన్నిక అవసరమైనది.

ఎన్నికఫలితం వెల్లడించ బడిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఒక ప్రకటనలో "కమ్యూనిస్టు పార్టీ దాని ప్రభుత్వం పట్ల ప్రజలు చూపిన విశ్వాసాన్ని తిరిగి ప్రకటించినందుకు అర్హులందరికీ ఆయనకృతజ్ఞతాభివందనాలు చెల్లించారు.

కమ్యూనిస్టు పార్టీ ఈ స్థానాన్ని గెలవటం కేరళ శాసన సభలో దాని సంఖ్యను ఎంత వరకు పెరుగుతుంది అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. ప్రస్తుతం సభ్యులు 126 మంది కాగా పార్టీకి బలం 60 ఈ ఎన్నికలు 43, పి. ఎస్. పి. 9, స్వతంత్రులు 8, ఎవరికీ చెందని స్వతంత్రులు 2.

శ్రీమతి రోసమ్మ పున్నూస్ గెలుపొందినట్టు వార్త తెలియగానే ఉక్కడికి కమ్యూనిస్టుపార్టీ ముందుగుర్తుగా గూడి ఉన్న వేలాది జనం పెద్ద పెట్టున హర్షధ్వనాలు చేశారు. తద్వారా కమ్యూనిస్టు పార్టీని కీర్తిస్తూ పిలుపులతో ఊరేగింపు జరిపారు.

మొత్తం జట్లు 1 65,000 మంది లోను దాదాపు సుమారు 70 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రధానంగా ఇవి కార్మిక ఓటర్లతో కూడిన నియోజకవర్గం. కేరళలో ఇంత పెద్ద మొత్తం ఉప ఎన్నిక ఇంత వరకు జరుగలేదు.

స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరికి డిపాజిట్లు పోయినవి.

కొట్టాయంలో కాంగ్రెస్ కార్యాలయంపై రాళ్లు

ఉపఎన్నిక అనంతరం కొందరి దుండగుల చర్య

కొట్టాయం, మే 19

కేరళలో ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి రోసమ్మా పున్నూస్ గెలుపొందిన వార్త తెలియగానే ఇక్కడికి కొద్ది దూరంలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంపై కొందరు దుండగులు రాళ్ళు రువ్వబడినవి. ఇంతలో పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అందజేస్తున్న సమాచారం ప్రకారం కమిటీ కార్యాలయం ముందు ఇద్దరు కాంగ్రెస్ వాదులు నిలబడి ఉండగా ఎవరో కొందరు వ్యక్తులు హఠాత్తుగా వారి మీదపడి కొట్టినట్టు. ఇంతలో ఒక గుంపు అక్కడ పోగై ఇరు వర్గాల మధ్య కొట్లాట జరిగినట్టు తెలుస్తున్నది. సంఘర్షణలో ముప్పుగు గాయపడ్డట

శ్రీ నూన్ వెంటనే రాజీనామాచేయాలి

తూర్పుపాకిస్తాన్ ముస్లిం లీగ్ తీర్మానం

ఢాకా, మే 19

గుర్మానీ పరువు నష్టందావా కేసులో పశ్చిమపాకిస్తాన్ హైకోర్టు ఇచ్చినతీర్పు దృష్ట్యా శ్రీ మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ ప్రధానమంత్రి పదవికి వెంటనే రాజీనామా నివ్వాలని తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగ్ తీర్మానించినది.

అక్రమంగా సృష్టించబడిన తేళ ఫోటోప్రతిని వ్యతిరేకించినవారికి విడుదల చేయాలని ఆదివారం విశేషాంగ మంత్రి మాన్ శ్రీ ఫిరోజ్‌ఖాన్ నూన్ తనను ఆదేశించినట్లు సమాచార శాఖాధికారి శ్రీ అమానుల్లా తన వాంఙ్మూలంలో వెల్లడించారు.

సివిల్ లేక క్రిమినల్ కోర్టులో శ్రీ నూన్ పై చర్యతీసుకొనవలసిన బాధ్యత శ్రీ గుర్మానిదేనని హైకోర్టుతీర్పులో పేర్కొనబడినది.

తాత్కాలిక ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 19

కేంద్రప్రభుత్వ తాత్కాలిక ఉద్యోగులకు సర్వీసులో ఏడాదికి వెలజీతంలో మూడో వంతు చొప్పున గ్రాట్యుటీ చెల్లించనున్నట్టు నేడు ఒక అధికార ప్రకటనలో వెల్లడించ బడినది.

ఉద్యోగులను పనిలో నుంచి తొలగించినప్పుడు ఈ గ్రాట్యుటీ చెల్లించబడుతుంది.

కేంద్ర ప్రభుత్వం క్రింద ఎంత మంది తాత్కాలిక ఉద్యోగులు పనిచేస్తున్నారో కచ్చితంగా తెలియదు. కాని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం 17 లక్షల మందిలోను అనేక లక్షల మంది "తాత్కాలిక ఉద్యోగులేనని" అంటున్నారు. గత 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులు కొంత మందికూడా "తాత్కాలిక" జాబితాలోనే ఉన్నారట.

"రాజ్యాంగాన్ని ఉల్లంఘించను"

జనరల్ డిగాల్ ప్రకటన

పారిస్, మే 19

ఫ్రాన్స్ రిపబ్లికన్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించనని, నేషనల్ అసెంబ్లీ అధికారమిచ్చిన పక్షంలో ప్రభుత్వాన్ని కైవసం చేసుకొనడానికి సిద్ధంగా ఉన్నానని జనరల్ ఛార్లెస్ డిగాల్ నేడు ప్రకటించాడు.

జనరల్ డిగాల్ ప్రకటనకై ఆల్జీరియాలోని ఫ్రాన్స్‌లోను అనేక ప్రజానీకం వేచి ఉన్నారు.

జనరల్ డిగాల్ తన నివాసస్థానానికి ఒక కు గ్రామం నుంచి విలేఖరుల సమావేశంలో ప్రసంగించటానికిగాను పారిస్ వచ్చారు.

జనరల్ డిగాల్ విలేఖరులతో ప్రసంగిస్తుండగా కమ్యూనిస్టుకార్మికసమాఖ్యాలు సమర్థించే ఫ్రేంచి కార్మికులు సమ్మెచేశారు. పారిస్‌లోని మార్గాలు కూడా వెల్లకుండా నిలిపివేయబడినవి.

ఆల్జీరియాలోని సైనిక-పౌర సంఘం సూచించిన విధంగా తనంతట తాను అధికారాన్ని హస్తగతం చేసుకోవటం తనయ సూచన ప్రాయంగా తెలియజేశారు.

ఆయన ముగింపు మాటలివి:

"నేను నా స్వగ్రామానికి తిరిగి వెడతాను. దేశానికి సేవచేయటానికై అక్కడ సిద్ధంగా ఉంటాను".

ఆల్జీరియాలో జరిగిన సంఘటనలు అదృష్టమైన దృశ్యాలని ఆయన వర్ణించారు. సైనిక నాయకుల చర్యలకు జనరల్ డిగాల్ స్థూలంగా ఆమోదం ప్రకటించారు.

తనంతట తానై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న ప్రతిపాదనను ఆయన తోసివుచ్చారు. చట్టవిరుద్ధమైన చర్యకు తాను పూనుకోనని, ఫ్రాన్స్ మౌలికసూత్రాలను తానెన్నడూ ఉల్లంఘించ లేదని ఆయన ప్రకటించారు.

జనరల్ డిగాల్ ప్రసంగిస్తున్న హోటల్ పాలేస్ డి. ఓర్సే భవనానికి 20 వానుల నుండి దిగిన రక్షక పోలీసులు కాపలా ఉన్నారు.

రిపబ్లిక్ అధ్యక్షుడు సమావేశం తరువాత ప్రధాన ప్రభుత్వ కార్యాలయానికు పోయి కాపలా ఏర్పాటు చేయబడినది.

విలేఖరుల సమావేశంలో జనరల్ డిగాల్ తన సమస్యలను ప్రసంగించారు. సమావేశంలో ఎన్నో సమస్యలు పందలకొద్దిమైళ్ళ దూరంనుండి విలేఖరులు పారిస్‌కు చేరారు.

జనరల్ డిగాల్ సమావేశంలో ప్రసంగించటానికి 100 మైళ్ళదూరంలో ఉన్న కొలంబే-లే-దూక్స్-ఎగ్లిసెస్ గ్రామంనుండి భార్య ఆంగ్లగడ్డకుటుంబంతో పారిస్‌కు వచ్చారు.

[illegible] ప్రభుత్వ నాయకులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఏర్పాటు చేసిన వారి విజ్ఞప్తినికూడా లెక్కచేయకుండా జనరల్ డిగాల్ ప్రసంగించాడు. ఆయన ప్రసంగం ప్రజలు సంతృప్తి కలిగించినట్టు తెలియవస్తున్నది. సమావేశం నుండి వెళ్లుతుండగా హోటల్ ఆవరణ ముందు వేచిఉన్న వేలాది జనులు జనరల్ డిగాల్ విరళాలం జీవించాలి" అని నినాదాలు చేశారు. గదిలో ఉన్న తన కార్యాలయానికి ఆయన వెడుతుండగా వారికిరుప్రక్కల నుండి ప్రజలు జయజయధ్వానాలు చేశారు.

రష్యా, భారతదేశాల విమాన రవాణా ఒడంబడిక

చర్చలకై మాస్కోనుండి ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 19

రష్యా, భారతదేశాలమధ్య విమాన రవాణా ఒడంబడిక విషయమై సంప్రదింపులు జరపటానికిగాను రష్యా నుండి ఒక ప్రతినిధి వర్గం రేపు ఉదయం ఇక్కడికు రానున్నది.

వారి విమానశాఖాధిపతి మార్షల్ శ్రీ ఖుగరేవ్ ప్రతినిధి వర్గానికి నాయకుడు

ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య రేపే సమాలోచనలు ప్రారంభమవుతాయి.

ఆజాద్ పేరిట పార్టు

హైదరాబాద్, మే 19

హైదరాబాద్‌లోని ఒక పార్కుకు స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పేరుపెట్టటానికి హైదరాబాద్ కార్పొరేషన్ నేడు నిర్ణయించినది.

సుందర కులూ లోయలో నెహ్రూ విశ్రాంతి

ఢిల్లీ నుంచి నేడే ప్రయాణం

న్యూఢిల్లీ, మే 19

పంజాబ్ రాష్ట్రంలో సుందరతరమైన కులూ లోయలోని మానాలి అనే ప్రాంతంలో కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోవటానికి గాను ప్రధాని నెహ్రూ రేపు ఢిల్లీనుంచి అక్కడికి బైల్దేరి వెళుతున్నారు.

భారత వైమానిక దళానికి చెందిన ఒక డకోటా విమానంలో ఎక్కి శ్రీ నెహ్రూ రేపు ఉదయం 9 గంటలకు పాలం విమానాశ్రయాన్ని విడిచిపెడతారు. కులూలోయకు కొద్ది మైళ్ళ దూరంలో ఉన్న ఒక "ఎయిర్‌స్ట్రిప్" వద్ద విమానం దిగి అక్కడి నుంచి ఆయన మానాలి చేరుకొంటారు. మానాలి అన్న ప్రాంతం కులూ నుంచి 20 మైళ్ళ దూరంలో ఉన్నది.

కొన్నాళ్ళు అక్కడ గడపిన తర్వాత శ్రీ నెహ్రూ మే 31వ తేదీన ఢిల్లీ వచ్చి తిరిగి జూన్ 6వ తేదీన ఈ సారి లోటాంగ్ కనుమగుండా లాహుల్ లోయకు వెళతారు. విశ్రాంతిపూరి చేసుకొని జూన్ అయిదు వారంలో ఆయన ఢిల్లీ చేరుకోవచ్చు.

మానాలిలో విశ్రాంతి తీసుకొంటున్నప్పుడు నెహ్రూగారివద్ద ఉండే బృందంలో ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీతో పాటు, ఒక అంతరంగిక అధికారి, ఒక సెక్యూరిటీ ఆఫీసర్ ఉంటారు.

ప్రభుత్వ విధానాలకు సంబంధించిన [illegible] అవసరం ఏర్పడినా [illegible] నానిని తెలియ తేసి ఆయన నిర్ణయాన్ని కైకొంటారు.

ఈ నెలలో కేవలం ఒక్కసారి నెహ్రూ తప్ప కేంద్ర మంత్రులు అనేక మంది రాజధానిలో ఉండరు. హోమ్ మంత్రి శ్రీ పంత్ మే 28వ తేదీన నైనిటాల్ వెళుతున్నారు. తిరిగి ఆయన మే 31వ తేదీన ఢిల్లీ చేరుకుంటారు. [illegible] మంత్రి శ్రీ కురూకీ [illegible] మే 25వ తేదీన కొంతకాలం [illegible] నిమిత్తమై వెళుతున్నారు. [illegible] జూన్ 6వ తేదీన ఆయన [illegible] తీసుకొంటారు. [illegible] మే 21 నుండి మే 24 వరకు [illegible] జరుపుతారు. [illegible] మ్యూనిసిపల్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రేపు సిమ్లా వెళ్లేందు వెళుతున్నారు తిరిగి రెండు మూడు రోజుల్లో ఆయన రాజధాని చేరుకొంటారు

పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం

కార్మిక మంత్రుల నిర్ణయం

నైనిటాల్, మే 19

పారిశ్రామిక గృహ నిర్మాణ పథకానికి సంబంధించి ఆఫీసర్ కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించిన అనంతరం కార్మిక మంత్రుల సమావేశం నేడిక్కడ ముగిసినది.

గృహ నిర్మాణ పథకాలకు గాను యజమానులకు అందజేసే ఋణ సహాయాన్ని 87 1/2 శాతం నుంచి 6 శాతానికి పెంచాలన్నది ఆఫీసర్ కమిటీ చేసిన సిఫారసులలో ముఖ్యమైనది.

పై పథకాలను అమలుపరచటానికి యజమానులు సంతృప్తి కరమైన విధంగా కృషి చేయనట్లయితే వారిపై పన్ను వేసి గృహనిర్మాణ పథకాలను అమలు పరిచేటట్లుగా వారిని నిర్బంధించాలని కొంబాయి కార్మిక మంత్రి చేసిన సూచనను కూడా సభ్యులు ఆమోదించారు.

మిల్లుల మూసివేత సమస్యకూడా నేటి సమావేశంలో చర్చకు వచ్చినది. ఈ విషయంలో తగు చర్యలు గైకొనటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని అధికారాలు ఇవ్వటానికిగాను పరిశ్రమల చట్టాన్ని తగు విధంగా సవరించే విషయమై కేంద్ర ప్రభుత్వం యోచించగలదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయి షా పేర్కొన్నారు.

సుప్రీమ్ కోర్టులో నూన్ అపీలు

గుర్మానీ పరువునష్టం దావాపై పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టుతీర్పుకు వ్యతిరేకంగా

లాహోర్, మే 19

గుర్మానీ పరువునష్టం దావాలో పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అపీల్ చేసుకొనటానికి అనుమతి కోరుతూ పాకిస్తాన్ ప్రధాన మంత్రి మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ నేడు సుప్రీంకోర్టులో పిటిషన్ జాబితా చేశారు.

తీర్పులో తనకు సంబంధించిన అంశాలను తొలగించాలని పిటిషన్‌లో శ్రీ నూన్ కోర్టును అర్థించారు పిటిషనర్ వాజాబ్ని పాకిస్తాన్ సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ మునీర్ తన చేంబర్స్‌లో విచారించారు అపీల్ చేసుకొనటానికి ప్రత్యేక అనుమతినిచ్చే విషయం జూలాలో పరిశీలించబడుతుందని ప్రధాన న్యాయమూర్తి నిర్ణయించారు అయితే ఇందుకు తేదీ మాత్రం ఆయన నిర్ణయించలేదు.

జూన్ సుప్రీమ్ కోర్టులో జాబితా చేయబడిన పిటిషన్ విచారించ బడుతున్నదీ గనుక, పరువునష్టం దావాలో న్యాయ

(మిగతా 4వ పేజీలో)

కార్పొరేషన్ చట్టంలో మద్రాస్ పన్ను నిబంధనలు

లోటుపాటులను పరిశీలించటానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మే 19

స్థానిక కార్పొరేషన్ చట్టం (1956) లో మద్రాసు నగర పన్ను విధింపు నిబంధనలను తేరుకొనే విషయమై లోటుపాటులను పరిశీలించటానికిగాను మేయర్, మునిసిపల్ కమిషనర్, స్థాయీ సంఘం అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు, మరి నలుగురు సభ్యులతో ఒక కమిటీ నియమించాలని నేడిక్కడ జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం నిర్ణయించినది.

తీవ్ర వాదోపవాదాలు, తర్జన భర్జనలు జరిగిన తరువాత ఈ పై నిర్ణయం గైకొనబడినది.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం (1956) సెక్షన్ 257(2) లో పేర్కొనబడినట్లు నెలకు మారు రూపాయలకు మించని ఉద్యోగస్థులకు వృత్తి పన్ను విధించరాదన్న అంశాన్ని తీసివేసి కరణ చేయబడిన చట్టంలో కొలగించాలనీ, మద్రాసు పన్ను విధింపు నిబంధనలు స్థానిక కార్పొరేషన్ అనుసరించాలనీ స్థానిక పరిపాలన శాఖ కార్యదర్శి ఇదివరలో విజ్ఞప్తి చేశారు. ఆయన సూచించినట్లు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని 257 (2) సెక్షన్ తొలగించినట్లయితే నూరు రూపాయల కన్న తక్కువ ఆదాయం వచ్చే వ్యక్తులపై పన్నువిధించబడటమేగాక, ఎవరికి ఎంతఆదాయం వస్తున్నదని అంచనా వేయటం, పన్ను విధించటం కూడా కష్టం కాగలదు.

హైదరాబాద్, మే 19

డాక్టర్ భావ్‌సాహెబ్ ముఖర్జీ హైదరాబాద్ కార్పొరేషన్ నేడు సంతాపాన్ని ప్రకటించినది.

రాష్ట్రంలో మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

వచ్చే 3 సంవత్సరాలలో మరో 25

పథకాలను అమలు జరుపుతారట

హైదరాబాద్, మే 19

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి భాగంలో రాష్ట్రమొత్తంపై మరో 25 మీడియం ఇరిగేషన్ పథకాలను అమలు జరపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది. వీటిలో 14 ఆంధ్ర ప్రాంత లోను, 11 తెలంగాణాలోను అమలు జరుపబడతాయి.

ఆంధ్రప్రాంతంలోని మీడియం ఇరిగేషన్ పథకాలకు 2 కోట్ల రూపాయలు, తెలంగాణా ప్రాంతంలోని వాటికి 177 కోట్ల రూపాయలు కేటాయించబడినవి

1959-60 సంవత్సరానికి గాను రూపొందించబడిన కార్యక్రమంలో ఆంధ్రప్రాంతానికి చెందిన పైడిగాం ప్రాజెక్టు, తొగరడ్డ పంపింగ్ స్కీము, పాలేరు నుండి పిటనుంటకు కాలవ నవ్వకం పని చేపట్టబడినవి ఈ మూడు పథకాలకు ఒక్కొక్కదానికి ఈ సంవత్సరం 4 లక్షల రూపాయలు ఖర్చుచేయబడగలవు. ప్రస్తుతానికి చివరి రెండు సంవత్సరాలలోను అమలు పరచబడగల పథకాలు ఇవి. పేరిగడ్డ ప్రాజెక్టు, వరహానదిపై, కల్యాణి రిజర్వాయర్, బావుడ రిజర్వాయర్, గడిగుమ్మి రిజర్వాయర్, అర్లేరు ప్రాజెక్టు, కొత్తిగల్ ప్రాజెక్టు, సాగిలేరు అనకట్ట కాకతాళ్ళ ఎరమ కాలవ, వరద రాజ ప్రాజెక్టు, [illegible] ఎడమ కాలువ.

ఇక తెలంగాణా ప్రాంతానికి సేటాయించబడిన 11 ప్రాజెక్టులలో మూడు ఈ సంవత్సరం ప్రారంభించబడగలవట. వీటిలో ఒక్కొక్కదానికి 8 లక్షల రూపాయలు ఖర్చు చేస్తారు. ఈ ప్రాజెక్టులు ఇవి: ఆటవల్లి ప్రాజెక్టు, దోరేపల్లి వాగు ప్రాజెక్టు, లక్ష్మీపూర్ ప్రాజెక్టు.

వచ్చే రెండు సంవత్సరాలలో అమలు పరచబడగల ప్రాజెక్టులు ఇవి: లక్ష్మీ సాగర్ ప్రాజెక్టు, చిన్నమూసా ప్రాజెక్టు, నర్సింగవాగు ప్రాజెక్టు, అమడుగూరు ప్రాజెక్టు, పోలిశెట్టి వాగు ప్రాజెక్టు, నల్లవాగు ప్రాజెక్టు, [illegible] వాగు ప్రాజెక్టు

హైదరాబాద్, మే 19

దేవీకుళం ఉప ఎన్నికలో విజయం సాధించినందుకు కేరళ కమ్యూనిస్టు పార్టీనిఅభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని [illegible] పార్టీ [illegible] తీర్మానం [illegible]

విశ్వావసు నామ సంవత్సరం
మంగళవారం, మే 20, 1958
జ్యేష్ఠ శుద్ధ విదియ
విదియ రా॥ 1-7
రోహిణి మ॥ 12-34
వర్జ్యం॥ 5-45

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4309
మేనేజ్‌మెంట్ 4950

మంగళవారం, మే 20, 1958

అభినందనీయం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికై న మూడు వారాల అనంతరం శ్రీ పిడతల రంగారెడ్డిగారు తమ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ప్రకటించటంలో ఇంతకు ముందెప్పుడూ ఇంతఆలస్యం జరగలేదు. అయితే, ఈసారి ఈ విషయంలో ఇంత జాప్యం జరగటానికి కారణం లేకపోలేదు. అధ్యక్షుడుగా శ్రీ రంగారెడ్డిగారి ఎన్నిక గురించి కొంతమంది ఒక వివాదాన్ని లేవనెత్తిన విషయం ఎల్లరకు విదితమే. ఈ వివాదాన్ని లేవలెత్తినవారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకొనటానికి జరిగిన పి.సి.సి. సమావేశంలో పాల్గొనలేదు. అధ్యక్ష పదవికి మైజారిటీ వర్గంవారు సూచించిన వ్యక్తిని అల్లూరి ప్రభృతులు అంగీకరించక పోవటం వల్లనే ఈ వివాదం ఏర్పడినది. కేవలం తమ వర్గానికి చెందిన వ్యక్తికి పట్టం కట్టమని తాము కోరలేదని, అన్నివర్గాల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తిని సూచించినా శ్రీ అల్లూరి ప్రభృతులు ఫలానా వ్యక్తినే అధ్యక్షపదవికి ప్రతిపాదించారని శ్రీ చెన్నారెడ్డి ప్రభృతుల వాదం. అన్నివర్గాల ఆదరాభిమానాలను చూరగొన్న వ్యక్తిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోవాలన్న సూచనలోని భావం మెచ్చదగినదే. ఏ కారణంవల్లనైతే నేమి, గత రెండు సంవత్సరాలనుంచి ప్రదేశ్ కాంగ్రెస్‌కు సంబంధించిన కమిటీలలోను, అధికార కమిటీలలోను ఒక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోయినది. దీనివల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ ఆశించినంత పటిష్టవంతంగా పని చేయలేక పోయినది. ఇంతవరకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం పొందటం ఇందుకు ఒక ప్రబల తార్కాణం. ముఖ్యులకు అతీతంగా వ్యవహరించే వ్యక్తిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నుకొన్నట్లయితే, పరిస్థితులు చక్కబడగలవన్నది నిర్వివాదాంశం. అయితే, ఫలానా వ్యక్తి ముఖ్య రాజకీయాలకు అతీతుడని ఒకరు అంటే, మరొకరు కాదనవచ్చు. ఈ విషయంలో అభిప్రాయ భేదాలు తావున్నది. పైగా ఎన్నికకు పూర్వం "నాకు అంతా సమానులే" అన్నట్టు వ్యవహరించిన వ్యక్తి కిరీట ధారణ అనంతరం ముఖ్య రాజకీయాలలో 'తలదూర్చి' ఒకే ఒక వర్గాన్ని అభిమానించటం కూడా సంభవమే. ఇంతకుపూర్వం అనేకసార్లు ఈవిధంగా జరిగింది. కాబట్టి, అధ్యక్ష ఎన్నిక విషయంలో అంతా మెజారిటీ నిర్ణయానికి బద్ధులై ఉండటమే శ్రేష్టమైన, నిరాక్షేపణీయమైన పద్ధతి. పి. సి. సి. సర్వసభ్య సమావేశంలో అధ్యక్షపదవికి పోటీ చేసే వ్యక్తుల అర్హతానర్హతను గురించి స్వేచ్ఛగా చర్చించటానికి ఎప్పుడూ అవకాశం ఉన్నది. ఎన్నికకు ముందు ఎంత చర్చ అయినా జరగవచ్చు. కాని ఎన్నిక అయిపోయిన తర్వాత వ్యక్తిగతమైన వివాదాలను రేకెత్తించటం మాత్రం భావ్యం కాదు.

అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన వ్యక్తి ఒక ముఖ్యుడు చెందినవాడే కావచ్చు. కాని ఆయనకు మెజారిటీ బలం ఉన్నప్పుడు, ఆయన ఎన్నికకు సంబంధించి వ్యక్తిగతమైన విమర్శలు లేవనెత్తటం శ్రేయస్కరం కాదు. అయితే, నూతన అధ్యక్షుడు అన్ని వర్గాలను సమానంగా చూడాలని, కాంగ్రెస్ వాదు లందరినీ కూడగట్టుకొని సంస్థ సమైక్యంగా, పటిష్టంగా నిర్వహింపబడేటట్లు చూడాలని అనటం సమంజసమే. నిజం చెప్పాలంటే, పై విధంగా వ్యవహరించని వ్యక్తి అధ్యక్ష పదవికి అనర్హుడని చెప్పవలసి ఉంటుంది. అయితే, అధ్యక్షుడు అట్టి పాత్రను నిర్వహించగలగాలంటే, కాంగ్రెస్‌లోని వివిధ వర్గాలవారు ఆయనకు సంపూర్ణ సహకారం ఇవ్వవలసి ఉంటుంది. లేనిపోని పేచీలను రెచ్చగొట్టి, అధ్యక్షుడు సవితిబిడ్డ పేమ చూపుతున్నాడని ఆరోపించటం సబబు కానేరదు. పరస్పర విద్వేషాలతో ఉద్రిక్తమైన ప్రస్తుత వాతావరణంలో అందరినీ ఒక త్రాటిక్రిందకు తేవటం అంత సులభమైన పని కాదు. మూడు వారాలు ఆలస్యం జరిగినా శ్రీ పిడతల రంగారెడ్డిగారు వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రాతిపదికపై నూతన కార్యవర్గాన్ని నిర్మించటం అభినందనీయమైన విషయం. అయితే, పి. సి. సి. కార్యవర్గంలోను, మంత్రివర్గంలోను ప్రాతినిధ్యం ఇవ్వటంకంటె కాంగ్రెస్ వాదులలో భావైక్యత, హృదయైక్యత, పరస్పర విశ్వాసం ఏర్పడేవిధంగా వ్యవహరించటం ముఖ్యం ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులు యావన్మందీ నూతన అధ్యక్షునికి సర్వవిధాలా సహకరించవలసి ఉన్నది. కొన్నికొన్ని విషయాలలో అభిప్రాయభేదాలు ఏర్పడినప్పటికీ— ప్రజాస్వామ్యంలో ఇది సహజమే — ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణ్యంగా వాటిని పరిష్కరించుకొనటానికి ప్రయత్నించాలే గాని, కాంగ్రెస్ ఐక్యతకు భంగం వాటిల్లజేసే చర్యలకు ఒడిగట్టరాదని కాంగ్రెస్ వాదులు ప్రతిజ్ఞ గైకొనటం కూడా అవసరం.

విజయవాడ, మే 19

ఉజ్జయిని, ఇండోర్ స్టేషన్ల మధ్య సుమారు 49 మైళ్ళ పొడవుగల ఒక కొత్త రైలు మార్గానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాష్ నాథ్ పట్జూ ఈ రోజున ప్రారంభోత్సవం జేశారు.

కార్మికుల ప్రవర్తనకు ప్రమాణాలు

కార్మిక సంఘాలన్నీ కలసి నిర్ణయించుకోవాలని నందా సూచన

నైనిటాల్, మే 19

అనివార్య కారణాలవల్ల మూసివేయబడిన లేక మూసివేయబడనున్న పారిశ్రామికసంస్థలలో ఉద్యోగులకు నిరుద్యోగం సంభవించకుండా కాపాడటానికిగాను కార్మికులంతా చిన్న మొత్తాలలో విరాళాలువేసుకొని నిరుద్యోగ సహాయక నిధి అనేపేరుతో ఒకనిధిని ఏర్పాటుచేసుకోవాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈరోజున కార్మికమహాసభకు సలహాఇచ్చారు.

వస్త్ర పరిశ్రమలోను, మరి కొన్ని ఇతర పరిశ్రమలలోను ఉద్యోగాల సంఖ్య తగ్గిపోయి, కొంతమందిని తొలగించవలసినపరిస్థితి ఏర్పడటాన్ని గురించి ప్రస్తావించి, శ్రీ నందా పెట్టుబడుల పరిమాణంతో పాటు రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న ఈ ఆర్థిక వ్యవస్థలో ఈ విషయానికి సంబంధించి పారిశ్రామిక చక్రం మందకొడిగా ఎందుకు సాగుతున్నదో యోచించటం కష్టంగా ఉన్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొంటున్న అఖిలభారత కార్మిక మహాసభ 16వ సమావేశాన్ని ప్రారంభిస్తున్న శ్రీ నందా అనివార్య కారణాలచేత మూసివేయబడిన, లేక మూసివేయబడవలసిఉన్న పారిశ్రామిక సంస్థలకు సంబంధించినంతవరకు ఉత్తమ పద్ధతి ఏమిటంటే, సంస్థను వీలైనంత త్వరలో రద్దుపరచి యాజమాన్యం కొత్త హస్తాల చేతులలోకి మారేలోగా కార్మికులు సహాయక చర్యగా ఇంచుమించు పోలాపూర్ మిల్లులో వలె (కార్మికులు తక్కువ జీతం తీసుకోడానికి అంగీకరించారు) ఏదోకొంత ఉపాధి కల్పించబడాలని అన్నారు. ఇది సంధి కాలావస్థను ఎదుర్కొనడానికి ఉద్దేశించబడిన చర్యేననుకోండి. దీని వెంటనే సంస్థతిరిగి మామూలు ప్రకారంగానైనా చేయడానికి తగు చర్యలన్నీ తీసుకోవాలి అని కూడా ఆయన అన్నారు.

తర్వాత దేశం మొత్తం మీద ఉద్యోగపరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ, శ్రీ నందా ప్రణాళిక వ్యయాన్ని 4500 కోట్లకు తగ్గకుండా చేయలేని పక్షంలో మనం అనుకున్న లక్ష్యం ప్రకారం 80 లక్షల మందికి ఉద్యోగం కల్పించటం అటుంచి, కనీసం 65 లక్షలమందికైనా ఉద్యోగం కల్పించగలగటమే కష్టసాధ్యమై పోగలదని ఆయన అన్నారు.

దేశంలోని కార్మిక సంఘాలన్నీ కలసి కార్మికులు ఈ పని చెయ్యాలి ఇవి చెయ్యకూడదు అని ఒక నియమావళి లాటిది ఏర్పాటు చేసుకొని, దానిని పాటిస్తూ ఉండాలని, అయితేనే కార్మిక తరగతి బాగుపడుతుందని ఆయన అన్నారు. కార్మిక సంఘాల మధ్య పోటీయే కార్మికోద్యమానికి పెద్ద దెబ్బగా పరిణమించిరది. ఈ కారణం చేతనే దేశంలో అనేక స్థలాలలో పారిశ్రామిక సంబంధాలు చెడిపోవటం సంభవించిందని ఆయన అన్నారు

విదేశ మారక ద్రవ్యం కొరత కారణంగా అనేక వస్తువుల దిగుమతులను నిషేధించటం జరిగింది. కనుక పనే అనేక మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవటం జరిగిందని శ్రీ నందా అన్నారు. వస్తువుల దిగుమతులకు, ఉద్యోగ పరిస్థితికి ప్రత్యక్ష సంబంధమున్నదికనుక ఈ పరిస్థితి ముందుముందు మరింత తీవ్రతరం కావచ్చునని ఆయన అన్నారు. ప్రత్యేకించి ఇంజనీరింగ్ పరిశ్రమలో తీవ్ర నిరుద్యోగం ఏర్పడవచ్చు.

వేతనాలు మొదలగు విషయాలలో కార్మికులకు న్యాయం చేకూరాలనటం నిర్వివాదాంశమే, అయినప్పటికీ కార్మికులు మాత్రం తమ కోరికలు అన్నీ అనుకున్నంత తృప్తికరంగా పరిష్కారమవుతాయని ఆశించవద్దన్నారు. దీనికికూడా ఒక పరిమితిఉంది. ఈపరిమితిని దాటితే ఏకొందరికిలాభం కలిగితే కలుగవచ్చును గాని ఉద్యోగం విషయంలో ఇప్పుడైతేనేమి, భవిష్యత్తులోనైతేనేమి చాలామందికి నష్టం కూడా కల్గుతుంది అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "కార్మికుల వేతనాలు మొదలగు విషయాలలో ఎక్కడన్నా లోపాలుఉంటే వీలైనంతవరకు వాటిని తొలగించటమే న్యాయం. కార్మికులను అక్రమంగా ఉపయోగించుకొని లాభం పొందకుండా చేయడానికి, ఎక్కడైనా అవసరానికి మించి లాభాన్ని పొందటమనేది జరుగుతుంటే అలాటిదానిని ఆపివేయడానికి మనమంతా కలిసి యత్నిద్దామని నేనుమనవిచేస్తున్నాను. అయితే నా విజ్ఞప్తి ఒకటే. లక్షలాది మంది పౌరుల భవిష్యత్తు దెబ్బతినే పని ఏదీ మనం చేయరాదు."

ప్రభుత్వ ప్రవర్తనకు గీటురాళ్ళు

ప్రజోపయోగకర సంస్థలని శ్రీ పాటిల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 19

ప్రజోపయోగకరమైన సర్వీసులలో పనిచేస్తున్న సిబ్బంది ప్రవర్తనలో మంచి చెడ్డల ప్రభావం ప్రభుత్వంపై పడుతుంది కనుక ఈ సర్వీసులలో పనిచేసే వారు ప్రజలపట్ల ఎంతో మర్యాదగా ప్రవర్తించాలని కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ ఉద్బోధించారు.

ఈ సర్వీసులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వంతెనల్లాటివి అని ఆయన అన్నారు.

శ్రీ పాటిల్ ఢిల్లీ రవాణా సంస్థ వారు ఏర్పాటు చేసిన సౌజన్యవారోత్సవాలను ప్రారంభిస్తున్న సందర్భంలో పైవిధంగా అన్నారు. భారత రాజధాని అయిన ఢిల్లీ పట్టణంలో రవాణా సౌకర్యాలు చేశంలో, ఇతర పట్టణాలన్నింటికంటె బాగా ఉండాలి. కాని బొంబాయితో పోల్చి చూసినప్పుడు ఢిల్లీ పట్టణంలో రవాణా సౌకర్యాలు అంతమంచిగా లేనందుకు పాటిల్ విచారాన్ని ప్రకటించారు. ఈ విషయంలో ఇతర పట్టణాలలోని కార్పొరేషన్ల అనుభవాలతో ఇటీవలనే అవతరించిన ఢిల్లీ కార్పొరేషన్ లాభం పొందాలని ఆయన అన్నారు

ఆరంభంలో ఢిల్లీరవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ బాబాఖేతర్ సింగ్ రవాణా సౌకర్యాలు మరింత అభివృద్ధి పరచబడగలవని హామీఇచ్చారు.

"పాకిస్తాన్‌కు తగు విధంగా సమాధానం ఇవ్వబడుతుంది"

కాల్పుల సంఘటనలపై ఆందోళన అనవసరమని అస్సాం ముఖ్యమంత్రి ప్రకటన

షిల్లాంగ్, మే 18

అస్సాం సరిహద్దుపై పాకిస్తాన్ సైనికులు జరుపుతున్న కాల్పులకు తగిన సమాధానం ఇవ్వబడగలదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలా ప్రసాద్ చాలిహా నేడు ప్రకటించారు

పి.టి.ఐ కి పంపిన ఒక ప్రకటనలో ఆయన ఇలా అన్నారు: "మన సరిహద్దులపైన పాకిస్తాన్‌వారు జరుపుతున్న కాల్పులు మనకు తప్పకుండా చాలా ఆందోళనను కలిగిస్తున్నాయి పాకిస్తాన్ ఈ చర్యలకు పూనుకొనటానికి కారణం తమ దేశాన్ని ఎదుర్కొంటున్న రాజకీయ సమస్యలను పక్కకు త్రోసి మన దేశంలో అల్లరులు చెలరేగడానికోసమేనని నాకు తోస్తున్నది. అలాటి పరిస్థితిని ఎలా ఎదుర్కొనాలో మనకు తెలుసు. తగు విధమైన చర్యలు తప్పక తీసుకొంటాము. దాని గురించి ఆందోళనపడక్కరలేదు."

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఈ సంఘటనలకు ప్రచారమిచ్చేటప్పుడుతగిన సంతర జాగ్రత్త వహించటం అవసరం, వీలైనంత వరకు అధికారులచేత ధృవపరచబడిన వార్తలనే ప్రచరించటం ముంచిది. ఏ మతం వాడివైనా ప్రత్యక్షంగా కాని పరోక్షంగాకాని బలిమేకగా మార్చడానికి ఆశించే ప్రయత్నాలను సాగనివ్వరాదు. అలాచేయటం దేశానికి నష్టదాయకం, ఇక్కడే నేనొక హెచ్చరిక చేస్తున్నాను. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవ్వరేమి చర్యలు తీసుకున్నా వారిని గట్టిగా నలిచి పారవేయటం జరుగుతుంది."

భవననిర్మాణంలో ఉపయోగించే రాళ్ళకు ప్రమాణాలు

న్యూఢిల్లీ, మే 17

భవననిర్మాణంలో ఉపయోగించే రాళ్ళకు భారత ప్రమాణీకరణసంస్థ అయిదు ప్రమాణాలను రూపొందించి ప్రకటించింది.

ఇందుకు సంబంధించిన వివరాలను న్యూఢిల్లీలోని భారత ప్రమాణీకరణ సంస్థ ప్రధాన కార్యాలయానికిగాని, బొంబాయి, కలకత్తా, మద్రాసులలోని యీసంస్థ అనుబంధ కార్యాలయాలకుగానీవ్రాసి తెలుసుకోవచ్చును.

ఒరిస్సాలో మంత్రివర్గ నిర్మాణం సమస్య

ప్రతిపక్ష నాయకుని సమాధానం అందిన తర్వాత గవర్నర్ నిర్ణయం

పూరి, మే 19

ఒరిస్సాలో నూతన మంత్రివర్గ నిర్మాణ విషయంలో తానుకోరినసమాచారానికి ప్రతిపక్షనాయకుడు సమాధానం అందజేసినతర్వాత అసెంబ్లీలో ఏపక్షానికి అధికబల మున్నదని తనకు తోస్తుందో ఆ పక్షం నాయకుడిని నూతన మంత్రివర్గం ఏర్పరచడానికి ఆహ్వానిస్తానని గవర్నర్ శ్రీ వై.ఎన్. సుక్తాంకర్ ప్రకటించారు.

ఈరోజున రాజభవన్ నుంచి వెలువడిన ఒక ప్రకటనలో ఇలాఉన్నది:

"గవర్నర్ ఒకవేళ ముఖ్యమంత్రి రాజీనామాను వెంటనే అంగీకరించి యున్నపక్షంలో ఆయన తీసుకోదగిన చర్యలు రెండేఉన్నవి: ఒకటి ప్రతిపక్ష నాయకుడిని నూతనమంత్రివర్గంనిర్మించవలసినదిగా ఆహ్వానించటం, రెండవది అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతికి పరిపాలనా బాధ్యతలు స్వీకరించవలసినదిగా విజ్ఞప్తిచేయడం."

గవర్నర్ ప్రకటన పూర్తిపాఠమిది:

"గత శివ తేదీన, రాజీనామాచేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం గవర్నర్‌కు తెలియపరచబడిన ఫలితంగా ఎప్పుడూ అనుకొనని పరిస్థితి ఏర్పడినది. ఇతరపార్టీలనుండి కొందరు కాంగ్రెస్ పార్టీలోచేరటంవల్ల నేమి, మరికొందరు ఇతర పార్టీసభ్యులు బలపరచి నందువల్ల నేమి, తనకు ఇప్పటికీ మెజారిటీ బలం కలదని రాజీనామాచేస్తూ ముఖ్యమంత్రి గవర్నర్‌కు తెలియపరచారు కేంద్రకాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నుండి వచ్చిన సూచనలు ఆధారంగా తాను రాజీనామా చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలియపరచారు. ఈ పరిస్థితులలో ఏ ఇతర పార్టీకి కూడా మెజారిటీ బలంలేనందున ఏ పార్టీ బలం ఎంత ఉన్నదో గవర్నర్ తనకు తానై తెలుసుకొన దలచారు ఈ లోగా రాజీనామాను పరిశీలిస్తున్నామనీ, అది అంగీకరించబడేంత వరకు పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించాలని గవర్నర్ ముఖ్యమంత్రినికోరారు

"గవర్నర్ రాజీనామాను అంగీకరించి ఉన్నట్లయితే అనుసరించ తగినవి రెండే మార్గాలు ఉన్నాయి. మొదటిది ప్రతిపక్ష నాయకుని ఆహ్వానించి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయమనికోరటం, రెండవది అసెంబ్లీని రద్దుచేసి పరిపాలన సాగించ వలసిందిగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయటం. ఇప్పటికీ తనకు మెజారిటీ కలదని ముఖ్యమంత్రి తన రాజీనామాలో పేర్కొని ఉండటంవల్ల మొదటిమార్గం ఆచరణీయం కాదనే స్పష్టమౌతున్నది. ఇక రెండవమార్గం ఆచరించే విషయంలో అసెంబ్లీలో మెజారిటీ బలపార్టీ ఉన్నదిగనుక అసెంబ్లీని రద్దుపరచటానికి గవర్నర్‌కు మనస్కరించ లేదు. గత్యంతరం లేకపోతే తప్ప అసెంబ్లీ రద్దుపరచరాదని గవర్నర్ భావన. రెండవ, పంచవర్ష ప్రణాళిక పథకాలను అమలుజరపవలసి ఉన్న ఈతరుణంలో సిలకడగలమంత్రివర్గం ఏర్పడే ఏదైనా చర్యతీసుకోవాలని గవర్నర్ యోచించారు. గవర్నర్‌ను కలుసుకొన్న ప్రతిపక్ష నాయకులందరూ రాష్ట్ర పరిపాలనకు వ్యతిరేకత వెల్లడించారు. ప్రతిపక్ష నాయకులందరికీ వారివారి సభ్యులసంఖ్యా బలమెంతో సర్దారణ చేసుకొనటానికి గవర్నర్ నిశ్చయించారు. తత్ఫలితంగా గత 10 వ తేదీన ప్రతిపక్ష నాయకుడైన మహారాజా శ్రీ రాజేంద్ర నారాయణ్ సింగ్ దేవ్ గారిని గవర్నర్ పిలిపించారు. ఆయనను సమర్థించగల సభ్యుల జాబితాను తనిసిం 18 వ తేదీ లోపల తనకు అందజేయాలని గవర్నర్ కోరారు.

ఇతరపార్టీలకు చెందినసభ్యులు ఆయనను బలపరచటానికి సిద్ధపడినట్లయితే ఆ విషయం లిఖితపూర్వకంగా వారు తెలియపరచాలనికూడా గవర్నర్ శ్రీ సింగ్ దేవ్‌కు తెలియపరచారు శ్రీ సింగ్ దేవ్ సమాధానమివ్వవలసిన గడువును 20 వ తేదీవరకు గవర్నర్ పొడిగించారుకూడా. ప్రతిపక్ష నాయకునివద్దనుండి సమాధానం చేరిన తరువాత, ఆ సమాచారం ఏదైనా బలపరచలేనట్లు అవుపర్తిచేసిన తరువాత, రాష్ట్ర పురోభివృద్ధి కుంటుడకుండా ఉండటానికిగాను పటిష్టమైన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే విషయమై గవర్నర్ ప్రయత్నిస్తారు.

విప్లవ వాదుల వాడలపై బాంబుల వర్షం

లెబనాన్ సేనల చర్య

బీరుట్, మే 19

ట్రిపోలీ పట్టణంలో విప్లవ వాదులు ఉండే వాడలపైన లెబనాన్ సేనలు నిన్న బాంబులు కురిపించాయి.

ఈ బాంబుల దాడి ఫలితంగా సుమారు 700 మంది విప్లవ వాదులు ప్రభుత్వ సేనలకు లొంగి పోయినట్లు తెలుపబడినది.

గత ఆదివారం నాడు ఈ పురాతన పట్టణంలో కొటలాటికి నిర్మించుకొన్న విప్లవ వాదులే ప్రభుత్వ సేనలపై కాల్పులు జరిపి కయ్యాన్ని ప్రారంభించారట.

మూడు గంటలసేపు జరిగిన ఈ తుపాకుల పోరాటం ముగిసిన తర్వాతనే ప్రభుత్వ సేనలు తరువు నుండి దాడి ప్రారంభించబడింది

ఈ యుద్ధం 7 గంటల సేపుసాగింది ఆతర్వాత లెబనీస్ పార్లమెంటు ప్రతిపక్ష సభ్యుడొకరు 70 మంది విప్లవ వాదులు ప్రభుత్వసేనల వశమయ్యేటట్లు ఏర్పాటు చేశారు.

ప్రజాసోషలిస్టుపార్టీ నుండి శ్రీ కె. ఆర్. అబ్బయ్య రాజీనామా

సికింద్రాబాద్, మే 18

సికింద్రాబాద్ జిల్లా ప్రజాసోషలిస్టు సంఘం నేడిక్కడ సమావేశమై శ్రీ కె. ఆర్. అబ్బయ్య చేసిన రాజీనామాను అంగీకరించింది

మైసూర్ ముఖ్యమంత్రి ఢిల్లీప్రయాణం

మంత్రివర్గ జాబితాకు అధిష్ఠానవర్గం ఆమోదం పొందడానికి

బెంగుళూరు, మే 19

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టీగారు తమ మంత్రి వర్గం జాబితాకు అంగీకారానికిగాను ఈ రోజు ఉదయం విమానంలో ఢిల్లీకి ప్రయాణమై వెళ్లారు. ఆయన రేపు మధ్యాహ్న సమయానికి బెంగుళూరు తిరిగి రాగలరని అభిప్రాయపడుతున్నది.

బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానిక సంస్థ

న్యూఢిల్లీ, మే 18

బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానిక సంస్థ యూనివర్సిటీ గ్రాంట్ల కమిషనువట్టం మేరకు విశ్వవిద్యాలయంగా పరిగణించబడగలదని యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను సలహాపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం ఫలితంగా, బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానిక సంస్థ యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను నుండి గ్రాంట్లు ముడలైనవి పొందడానికి అవకాశం కల్పించింది.

"ఎవరికోసమైతే సర్వస్వాన్ని త్యాగం చేశారో వారే ఆయనను హత్య చేశారు"

డాక్టర్ ఖాన్ సాహెబ్ సోదరుడు గఫార్ ఖాన్ ప్రకటన

లాహోర్, మే 19

ఎవరికోసమైతే డాక్టర్ ఖాన్ సాహెబ్ తన బంధువర్గాన్ని కాదని, తన పార్టీని త్రోసిపుచ్చి, ఉజ్జ్వల రాజకీయ జీవితం ద్వారా తాను సంపాదించుకున్న స్థానాన్ని సైతం వదులుకొనడానికి వెనుకాడలేదో, వారే ఆయనను హత్యచేశారని తన విశ్వాసమైనట్టు ఆయన తమ్ముడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రకటించారు.

నేషనల్ అవామీపార్టీ నాయకుడైన గఫార్ ఖాన్ తన అన్నగారి హత్యనుగురించి బహిరంగంగా మాట్లాడటం ఇదే తొలిసారి.

పెషావర్‌లో నిన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ గఫార్ ఖాన్ వారు అంత ప్రలోభానికి ఎలా లొంగిపోయారో తనకు అర్థమవటం లేదని అన్నారు. సరే ఈ హత్యగురించి పర్యాపుటు సాగిస్తున్న పోలీసులు, ప్రభుత్వము ఏమేస్తారో చూద్దామని కూడా ఆయన అన్నారు.

డాక్టర్ ఖాన్ సాహెబ్ హత్య కారణంగా పఠానులకు, పంజాబీలకు మధ్య విద్వేషాలు మరింత తీవ్రమైనాయి. పిటి తొలగించి సుహృద్భావాన్ని స్థాపించడానికి అందరూ కలసి కృషి చేయాలని శ్రీ గఫార్ ఖాన్ అన్నారు.

కాని ప్రస్తుత పరిస్థితి ముందు ముందు కూడా కొనసాగితే పంజాబీలు, పఠానులు "ఒకే ప్రదేశాన నడవటం" సాధ్యం కాకపోవచ్చును ఆయన పాకిస్థాన్ లోని పంజాబీలు, పఠానులు, పాకిస్థాన్‌లోని ఇతర వర్గాలవారు తమలో పరస్పరం ఈ ద్వేషభావాలను తొలగించుకోడానికి ఒక మార్గాన్ని కనుగొనవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

శ్రీ సౌస్టలేకు పౌరాధిపత్యం

అల్జీర్స్, మే 19

అల్జీరియా అంతటికి ఒకే "ప్రజా రక్షణ సంఘం" ఏర్పాటు చేయబడుతున్నదని శ్రీ జాక్ సౌస్టలే నేడిక్కడ ఎలెక్ట్రిక్ పోలరైన సమావేశంలో ప్రకటించారు

శ్రీ సౌస్టలేకు పౌరాధిపత్యం వహించమన్నారు తీసుకున్నది.

శ్రీ సౌస్టలే ప్రసంగించిన రెండు సమావేశాలకు కూడా అల్జీరియాలోని ఫ్రెంచి సర్వసేనాని జనరల్ సలాన్ వాళ్లొన్నాడు.

స్థిమిత రాజీనామా నివ్వాలని ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీ సౌస్టలే ఒక మండలి ప్రకటించింది.

కార్మిక ఫెడరేషన్ విజ్ఞప్తి

జనరల్ ఛార్లస్ డిగాల్ ప్రకటన చేసే సమయంలో ఫ్రాన్సు ప్రదర్శనలను ఎదుర్కొనటానికి సంస్థలు ఉండాలని, అనుయాయులకి తమకు కార్యాలయాలవద్ద కార్మికులు సమావేశం కావాలని కార్మికసంఘాల ఫెడరేషన్ విజ్ఞప్తిచేసింది కమ్యూనిస్టు కార్మిక ఫెడరేషన్‌కు పై ఫెడరేషన్ అనుబంధసంస్థ.

పారిస్‌లో తీవ్ర ఉద్రిక్తత

పారిస్, మే 19

అల్జీరియా క్లిష్టపరిస్థితిపై జనరల్ ఛార్లస్ డిగాల్ ప్రకటనచేసే ఘడియ సమీపిస్తున్నకొద్దీ నేడుఫ్రాన్స్‌లో ఉద్రిక్తత పెరుగుతున్నది.

పారిస్ నగరంలో ప్రస్తుతం 30 వేల మంది పోలీసులు రక్షణార్థం సిద్ధంగా ఉన్నారు. నగరంలో గస్తీ తిరగటానికిగాను పోలీసుసైన్యం మూలబలాలు పిలిపించ బడుతున్నవి: సీన్ నదితీరంలో నేషనల్ అసెంబ్లీకి మైలుదూరానగల పాలెస్ డి ఒర్సేవద్ద పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేయబడుతున్నవి: జనరల్ ఛార్లస్ డిగాల్ పత్రికా విలేఖరులసమావేశం జరిగేటప్పుడు (గ్రీనిచ్ కాలమానంప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు) ప్రదర్శనలు జరగగలవన్న సంశయంతో ఆరక్షణ ఏర్పాట్లు చేయబడుతున్నవి

1955వ సంవత్సరం తరువాత జనరల్ డిగాల్ విలేఖరుల సమావేశం జరిపి ప్రకటన చేయటం ఇదే మొదలు.

ఫ్రాన్స్‌లోని కార్మిక సంఘాలు, అల్జీరియాలోని ప్రజారక్షణ సంఘ సభ్యులు కూడా జనరల్ డిగాల్ ప్రకటనకు ఎదురుచూస్తున్నారు. వారి కార్యక్రమం జనరల్ డిగాల్ ప్రకటన జరిగిన తరువాత తయారు చేయబడుతుంది.

పారిస్ నగరంలో ప్రదర్శనలు, సభలు జరపటానికి దేశీయాంగ మంత్రి శ్రీ జాల్స్ మోచ్ అంగీకరించలేదు.

పారిస్ నగరంలో ప్రదర్శనలుగాని, వ్యతిరేక ప్రదర్శనలుగాని జరిగినట్లయితే ప్రభుత్వం సహించతగని మంత్రి

లక్నో సమీపంలో రైలు ప్రమాదం

ఒకనిమరణం, 12 మందికి గాయాలు

లక్నో, మే 19

ఈశాన్య రైల్వేలో కాన్పూర్ నుంచి కాటిహార్ వెడుతున్న ప్యాసింజరు బండి నిన్న రాత్రి లక్నోకు సుమారు 8 మైళ్ళ దూరంలో పట్టాలు తప్పిపోగా ఒక వ్యక్తి మరణించటం, 12 మంది గాయపడటం సంభవించినది.

ఒక చోట మలుపు తిరుగుతుండగా ఇంజను, రెండు పెట్టెలు పట్టాలపై నుంచి క్రిందికి దూకాయి.

తర్వాత ఒక సహాయక రైలు, ప్రమాద స్థలానికి వచ్చాయి. గాయపడిన వారికి చికిత్స చేయబడింది.

ఈశాన్య సరిహద్దు రైల్వే జనరల్ మేనేజరు కూడా తన కుటుంబంతో ఈ రైలులోనే ప్రయాణం చేస్తూ ఉన్నారు కొద్దిలో ఆయనకు ప్రమాదం తప్పింది.

ఈ మార్గంపై రైళ్ళ రాకపోకలు ఇంకా సాగటం లేదు. ఈశాన్య రైల్వే అధికారులు ఇప్పుడు పడిపోయిన బోగీల శకలాలను తొలగించే కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారు.

ఈ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి ఎక్కడివాడో, ఆయన పేరేమిటో ఇంతవరకు తెలియలేదు.

హరిదాస్ ముంద్రాకు జరిమానా

బొంబాయి, మే 19

డంకన్ స్ట్రాటన్ అండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హరిదాస్ ముంద్రా, మరి ఏడుగురు డైరక్టర్లు కంపెనీల చట్టం నిబంధనలను ఉల్లంఘించారనే నేరంపై చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ జి. కె. రెడ్డి ఒక్కొక్కరికి 400 రూపాయలు జరిమానా విధించారు. జరి

మీకు ఉత్తమ సలహా కై
సిలల ఆర్థ్రవాయువు మాత్రమే
కాక వైద్య ప్రముఖుల
సలహా
(సంస్థ)
డాక్టర్ ఎం. కే. పండిత్
ఫిస్సెపాల్ మెడికల్ కాలేజి
మెహిదీపట్నం ఉస్మానియా ఆసు
పత్రి (పస్తన్) ఇట్లు వ్రాయు
చున్నారు. నేను గత కొలది దిన
ములలో డాక్టర్ లు ఖ్మన్
గారితో కలియుట తటస్థించినది.
వారితో నా కంటి పరీక్ష చేయించి
తిని ఎందుకన నా కంటి అద్దముల
వలన బాధ చెందుచుంటిని. నా కంటి
పరీక్ష చేసినందుకుగాను నాకు సృష్టి
కలిగి అనందము చేకూరినది. మం
చిగా పరీక్షించిరి. వీరు కంటిపరీక్ష
లో చాలా నేర్పరి అనుటలో సందేహ
పడదేతములేదు. వారు రెఫ్రాక్షన్
టెస్టు (కంటిపరీక్ష చేయు చీటగద)
లో చాల నేర్పరి. నేను నా మిత్రు
లద్వారా వారి సంగతిని నానాయ
స్పష్టు అనువగు మంచి అద్దములు
ఇవ్వగలరని నమ్మితిని. నా నమ్మకము
నిజమని రుజువైనది. వారు పరీక్షించి
యిచ్చిన అద్దములు ఇపుడు వాడు
చున్నాను. చాల నమ్మకమైనవి.
వారి కంటి కొరకు వారు ఇచ్చిన
మలాము చాల లాభకరమైనది
వీరి ప్రసిద్ధిని ప్రత్యక్షానుభవముగా
అందునన నా అనుభవమువల్ల
తెల్పుచున్నాను. నేను తమ ప్రతి
భతో చాలా కాలము ప్రజా సేవచే
యుదురుగాక యని దేవుని ప్రార్థిస్తు
న్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక
కళ, మరియు డాక్టర్ గారు ఈ
కళలో అనుభవములో ఉపాధ్యా
యుడు.
సం॥ ఎం. కే. పండితీ
(ఎం. ఎ ఎం ఆర్. సి పి డి.
ఎం టి. బి డి)
కాచీగూడ, ప్రైవేట్ రోడ్డు,
హైదరాబాదు,

ఇప్పుడు మీరు ఇండ్లకుకూడా ఒక
కొను టన్నులలో తీసుకువెళ్లవచ్చును
(Khan & Sons)
వేచేయాడండి! వేచేయాడండి!!

కష్టాలంటే ఏమిటో ప్రథమంగా
తెలుసుకున్న ఒకయువకుడు, ప్రేమంటే
మొట్టమొదటిసారిగా తెలుసుకున్న
ఒకయువతి గాథ
ఫిల్మ్ ఇండియా కార్పొరేషన్
సమర్పించు
రోనేకి చిడియా

నూతన్, బల్ రాజ్ సాహ్ని
, ధూమల్, అల్ తఫ్,
మాదేవి, కుమ్‌కుమ్
: ఓ. పి. నయ్యర్
కథ: షహీద్ లతీఫ్
ర్ లతీయాన్వి
హైదరాబాద్
సికింద్రాబాద్
: ఓ. పి. నయ్యర్
విజయ రిలీజ్-

భూమి వయస్సు
సోవియట్ శాస్త్రజ్ఞుని అభిప్రాయం

మన భూమి పుట్టి 500 కోట్ల సంవత్సరాలకు పైగానే అయింది. భూమి మీది ప్రాణికోటి యిప్పటిదశకు పరిణామం చెందడానికి యీ భూగోళం పర్వది కనీసం 1000 కోట్ల సంవత్సరాలైనా అయివుంటుందని సోవియట్ శాస్త్రవిజ్ఞాన పరిషత్తుసభ్యుడూ, ప్రఖ్యాత సోవియట్ సాగరవిజ్ఞాన శాస్త్రజ్ఞుడూ అయిన లెవ్ బెంకెవిచ్ అభిప్రాయపడ్డారు. సముద్రపు అడుగునగల వృక్ష, తదితర జీవరాసుల పరిశీలనవల్ల యీ విషయం రుజువైందని ఆయనఅన్నారు.

వృక్షజీవరాసుల సంబంధమైన మట్టి ప్రతి వత్యేళ్ళకూ సముద్రపుటడుగున 0.12 అంగుళం వరకూ చేరుతుందని అంచనా వేయబడింది. యురేనియమ్ గడియారం భూమి వయస్సు 500కోట్ల సంవత్సరాలని తెలియజేస్తూంది. అయితే యురేనియమ్ గడియారం కంటే యీ "జీవశాస్త్ర గడియారం" కొన్ని విషయాలలో సరిగ్గా తెలియజేస్తుంది. రాబోవు కొద్ది సంవత్సరాలలో సముద్రపు అడుగు సవివరంగా పరిశీలించబడుతుంది. ఈ నాడు శాస్త్రజ్ఞులు 98 నుండి 114 అడుగుల లోతు వరకు వృక్ష జీవరాసుల మట్టులోకి వెళ్లి పరిశీలిస్తూంటే కోట్ల సంవత్సరాల భూమి చరిత్రను చూడగలుగుతున్నారు.

ఇప్పుడు శాస్త్రజ్ఞులు సముద్రపు అడుగు భాగంలోని 8,226 అడుగుల లోతుకుపోయి పరీక్షరాన్ని అయారు చేస్తున్నారు ఇది 800 నుండి 400 కోట్ల సంవత్సరాలవరకూ గడచిన దశలలో భూమి పరిణామం గూర్చి పరిశీలించడానికి తోడ్పడుతుంది. ముమ్మందు సముద్రపుటడుగు భాగాన్ని ఎంత లోతుకైనా తొలుచుకుపోగల పరికరాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు నిర్మిస్తా నని ప్రొఫెసర్ బెంకెవిచ్ అన్నారు.

కొత్తవరి సాగుపద్ధతి

మాస్కో, మే 19

వరి పంటనూ, రెడ్ క్లోవర్ అనే పశుగ్రాసం పంటనూ మార్చి సాగుచేస్తే పుండే ప్రయోజనాలగూర్చి కజఖ్‌స్థాన్ కి తాష్కెంట్ నగరం వద్దగల ప్రయోగ పరిసాగు క్షేత్రంలో చాల సంవత్సరాలై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పంటను వరిపంటకు ముందు వేస్తే చాల లాభదాయకమని నిరూపితమైంది.

ఈ రెడ్ క్లోవర్ పంటను రెండేళ్ళపాటు వేస్తే మట్టి నిర్మాణం అభివృద్ధి అయి, హెక్టరు పక్కంటికి (2 ఎకరాలకు) వరిపంట సుమారు 750 కిలో గ్రాములు ఎక్కువవుతుంది. ఇదేవిధంగా హెక్టరుకు 8 నార మంది 3 టన్నులవరకూ వరి పండుతుంది.

కొత్తరకం గణక యంత్రం

మాస్కో, మే 19

క్లిష్టమైన లెక్కలను కష్టపెట్టి గణకయంత్రాన్ని ఉపయోగించే శాస్త్రజ్ఞులుకనిపెట్టేశారు. దీనిపేరు "సెనమ్" ఇది క్లిష్టమైన హైడ్రోటెక్నికల్, తదితర నిర్మాణాలకు సంబంధించిన లెక్కలను కష్టపెడుతూ, భూమి కొలతలకూ, ఇతర పదార్థ విజ్ఞానానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకూ ఉపయోగించబడుతుంది.

ఈ యంత్రం ఎనిమిది గంటలు పనిచేస్తే, మామూలు గణకయంత్రాలతో 30 మంది నెల రోజులపాటు చేయగల పనిని చేస్తుంది ఇది సులభమైన డిజైన్ కలిగివుంది దీనిని పని చేయించడం కూడా సులభమే; ఇందుకు ఒక ఇంజినీరూ, టెక్నీషియనూ ఉంటే చాలును.

మాచ్ ఖండ్ ప్రాంతంలో బహు భార్యసాధక పద్ధతి నిర్వహణ

న్యూఢిల్లీ, మే 17

ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా మాచ్ ఖండ్ ప్రాంతంలో ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి, భూమి సాగుసేతకూ, మేలిరకపు పశువుల పద్ధతులను ప్రవేశపెట్టడానికి ఇండియా ప్రభుత్వం ఒక బహుళార్థసాధక పథకాన్ని మంజూరు చేసింది.

1957-58 వ సంవత్సరానికి యీ పథకం నిర్వహణకు 2, 12, 500 రూపాయల ముట్టాన్ని గ్రాంటుగానూ, 55,100 రూపాయల ముట్టాన్ని అప్పుగానూ, కేంద్రప్రభుత్వం ఇచ్చింది. వర్తమాన సంవత్సరానికి 4, 67, 800 రూపాయల సొమ్మును ఆర్థిక సహాయంగా కేంద్రం మంజూరు చేయగలదు.

భూమి కోతను నివారించడం, భూమిని బాగుచేయడం యీ పథకం యొక్క ముఖ్యలక్ష్యం. ఈ పథకం కింద కొండజాతి ప్రజలకు మేలిరకం సాగుపద్ధతులు నేర్పుతున్నారు.

ప్లాస్టిక్ మోటారు కారు

మాస్కో, మే 9

మాస్కోలోని జామన్ ఉన్నత సాంకేతిక విద్యాలయం వారు తక్కువ శక్తిగల ఒక కొత్త రకం కారు నిర్మించారు. దీని బాడీ పూర్తిగా ప్లాస్టిక్‌తో చేయబడింది. కాని అది లోహంవలె గట్టిగా వుంటుంది. లోహంతో చేసిన బాడీ యితే 808-880 పౌన్లు బరువుంటుంది కాని యీ ప్లాస్టిక్ బాడీ బరువు 108 పౌన్లు మాత్రమే. దీనివల్ల పెట్రోలుఖర్చు తగ్గుతుంది. కారు వేగంగా నడుస్తుంది. ఈ ప్లాస్టిక్ బాడీకి లోహంతో చేసిన బాడీకంటె ఎక్కువ కాలం మన్నిక వుంటుంది. తరిగిపోయే ప్రమాదం లేదు. మరమ్మత్తు చాల తేలిక. "బి. ఎఫ్. 3" అనే జిగురుతో అంటించబడిన గాజు పోగులతో చేయబడింది కారు బాడీ.

విశాలాంధ్ర యువజన గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం

కేశవరాయునిపాలెం, మే 19

శ్రీకాకుళం జిల్లా కేశవరాయునిపాలెం గ్రామంలో గత 11వ తేదీన పై వార్షికోత్సవ సందర్భంలో సాయంత్రం 5 గంటలకు మాజీ ఆంధ్ర శాసనసభ్యుడు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారి అధ్యక్షతన బహిరంగసభలు జరిగినవి. శ్రీ కలిదండి నరసింహరాజుగారు సభను ప్రారంభించారు.

ఉదయం 8-30 గంటలకు శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ వెణుమరువల్లి పార్వతీశంగారు జాతీయ పతాకమును ఎగురవేసిరి. పిల్లలకు తినుబండారములు పంచబడినవి.

శ్రీ గుంటుకు అప్పల నరసింహులుగారి అధ్యక్షతను కార్యకర్తల సమావేశము ఉదయ 10 గంటలకు జరిగినది. సంకల్ప పత్రము, నిబంధ నియమావళి, కార్యదర్శి నివేదికలు ఆమోదింపబడినవి.

ప్రార్థనా అనంతరము శ్రీ కొల్లం లక్ష్మీనరసింహం దొరగారు తమప్రాంతపోవ్యాసంలో పుస్తకాల ప్రచారం గూర్చి, నిరక్షరాస్యులకు వార్తా పత్రికలు, పురాణములు చదివి వినిపించుట గూర్చి విశదీకరించారు. తరువాత శ్రీ కలిదండి నరసింహరాజు గారు, జిల్లా ప్రాథమిక ఇంస్పెక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ అల్లిపల్లి సూర్యనారాయణ శాస్త్రిగారు, స్వరాజ్యం సంపాదకులు శ్రీ బండ్యాల వెంకట సుబ్బారావుగారు, శ్రీ వెణుమరువల్లి పార్వతీశంగారు, శ్రీ బుల్లేపల్లి కూర్మనాయకులుగార్లు గ్రంథాలయాభివృద్ధిగూర్చి ఉపన్యసించిరి.

మహాసభ విజయాన్ని కోరుతూ శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు (స్వీకరు), అయ్యంకి వెంకట రమణయ్య (విజయవాడ), అయంకి కామేశ్వరరావు (విశాఖజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి), యల్. యన్. అప్పారావు (శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘసభ్యుడు) గార్లు సందేశాలను పంపారు.

ఈ సమయంలో శ్రీ అంధ్యాల వెంకట సుబ్బారావుగారు గ్రంథాలయమునకు 50 పుస్తకములను ఉచితముగా ఇచ్చారు. ఇంగ్లీషు, తెలుగు వ్యాసరచనాది పోటీలలో నెగ్గిన గ్రంథాలయ సభ్యులకు పుస్తక రూపములో బహుమతులు పంపబడినవి.

అధ్యక్షుని అంతిమ పలుకులు తరువాత శ్రీ గుంటుకు మల్లికార్జునస్వామిగారు వందన సమర్పణ చేశారు. గ్రంథాలయ సభ్యులే 'ఉపాధ్యాయుడు' తెలుగుకోపం' 'కృష్ణార్జునసంవాదము' మొదలగు నాటికలతో సభ దిగ్విజయముగా ముగిసినది.

వస్త్రాల రంగులు

న్యూఢిల్లీ, మే 18

ఎండకు వస్త్రాల రంగులు వెలసిపోకుండా ఎంత వరకు తట్టుకుంటాయి అనే విషయాన్ని నిర్ణయించేందుకు భారత ప్రమాణీకరణ సంస్థ ఒక ప్రమాణ పద్ధతిని రూపొందించింది.

ఇందుకు సంబంధించిన ఇతర వివరాలను న్యూఢిల్లీలోని భారత ప్రమాణీకరణ సంస్థ ప్రధాన కార్యాలయం నుండి గానీ, దాని వారా గానీ తెలుసుకోవచ్చును.

యూరప్‌లో కంతటికీ పొడవైన వంతెన

మాస్కో, మే 19

యుగోస్లావియాలో కంతటికీ పొడవైన వంతెన నిర్మాణానికి సారజేవోలో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది నది వొడ్డుపగల సారజేవో పారిశ్రామిక సాంస్కృతిక కేంద్రాన్ని ఎంగెల్స్ నగరంతో కలుపుతుంది వంతెన. దీనిపొడవు 16 పర్లాంగులు; దానిమీద నాలుగు ట్రాఫిక్ దారులూ వాటికి రెండువైపుల ప్రక్కదారులూ వుంటాయి. ఇది 1961 లో పూర్తవుతుంది.

విభేదాలను విస్మరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి
ఉత్తర తెలంగాణా ప్రతినిధుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17

హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, ఖమ్మం జిల్లాలకు చెందిన పార్లమెంట్, శాసనసభల కాంగ్రెస్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు నేడిక్కడ గాంధీ భవనంలో సమావేశమై ఎగువ సభ ఎన్నికలను గురించి చర్చలు జరిపారు. సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పీతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

అధ్యక్షుడు తన ప్రసంగంలో తెలంగాణా ప్రాంతంలో నిర్ణయించబడిన ఆరు మంది అభ్యర్థుల విషయం ప్రస్తావించి, అభ్యర్థులుగా నిర్ణయించదగిన కాంగ్రెస్ వాదులు పెక్కుమంది ఉన్నారని, ఆచరణలో అసంభవం గనుక అందరికీ అవకాశమివ్వటం సాధ్యంలేదని తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ చే నిర్ణయించబడిన కాంగ్రెస్ వాదులు కూడా నామినేషన్ పత్రాలు దాఖలుపర్చుటకు ఆయన ఆశ్చర్యం ప్రకటించారు. అలా నామినేషన్లు దాఖలుపరచిన వ్యక్తులు తమ నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకోగలరని కోరు అభిప్రాయపడ్డారు. పూర్వం ఏవైనా విభేదాలు ఉంటే వాటిని విస్మరించి కాంగ్రెస్ విజయం కొరకు ఐకమత్యంతో కృషి చేయాలనీ, కాంగ్రెస్ గౌరవ ప్రతిష్ఠలను పెంపొందించాలనీ ఆయన అన్నారు.

అభ్యర్థుల నిర్ణయంలో నల్గొండ జిల్లాకు ప్రాతినిధ్యం లభించలేదని శ్రీ కొండాలక్ష్మణ్ అన్నారు. ఇకముందు అభ్యర్థులను నిర్ణయించటం జరిగేటప్పుడు ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార నిర్వహణకు చిన్న కమిటీ ఒకటి ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

మహబూబ్ నగర్ జిల్లానుండి నిర్ణయించబడిన అభ్యర్థులు తుక్కుగూడ విజయం లభించగలదని, ఆ జిల్లాలో ఇద్దరు అభ్యర్థులకు అవసరమైనదానికంటె ఎక్కువ పేర్లు ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థులకు లభించగలదని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి అన్నారు.

శ్రీయుతులు రాజేశ్వరరావు, సంపూర్ణం రెడ్డి, కె. వి. విశ్వనాథరావు, శ్రీ కోటి రెడ్డి గారలుగూడా సమావేశంలో ప్రసంగించారు.

పోటీగా విభానాన్నిగురించి ముఖ్యంత్రి శ్రీ సంజీవ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ సభ్యుల మొదటి పోస్టు మ్యాచ్ మేరకే రెండవ, మూడవ పేర్లుగల వారు కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు తమ ఇతరులకు పోటీ ఇవ్వవలసి వస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఆయనకు ఇతోధికంగా కృషి చేయవలసి శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ లోక్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత మధ్వ మహాసభలు
జూన్ నెలాఖరులో

హైదరాబాదు, మే 19

జూన్ మాసాంతంలో ఇక్కడ జరగనున్న అఖిల భారత మధ్వ వేదాంత మహాసభలు ప్రారంభించబడానికి సంబంధించి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సంప్రదింపులు జరిగినవి.

మధ్వ వేదాంత మహాసభ మొదటి మహాసభలు 1956 వ సంవత్సరంలో ఉడుపిలో జరిగినవి. రెండవ సమావేశం యింతవరకూ 1956 వ సంవత్సరంలో జరిగినది.

జూన్ మాసాంతంలో ఇక్కడ జరగనున్న మహాసభలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయబడుతున్నవి. మధ్వ వేదాంతంలో పట్టభద్రులు ప్రముఖులు పెక్కుమంది సమావేశంలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

భూటా ఉక్కు కర్మాగార కార్మికుల సమ్మె

జమ్షెడ్పూర్, మే 19

భూటా ఉక్కు కర్మాగార కార్మికులు సమ్మె ప్రారంభమై వేటికరోజులయింది. సమ్మె దేశవ్యాప్త కార్మికులు కర్మాగారాలకు హాజరౌతారు. కాని పని మాత్రం చేయరు.

సమ్మె ఫలితంగా ఉత్పత్తి దెబ్బతిన్నదని టాటా స్టీల్ కంపెనీ ప్రకటించింది.

ఫ్రాన్స్‌లో పోలీస్ సైన్యాల సమీకరణ ప్రారంభం

పారిస్, మే 19

కొన్ని తరగతుల పోలీస్ సేన సమీకరణ ప్రారంభించబడినట్టు ఫ్రెంచి ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ఈ సేనలు రక్షణ విభాగం క్రింద పనిచేస్తూ సైన్యంలో ఒకభాగంగా విరిగడింపబడినప్పటికీ ఇవి పోలీసు పథులను మాత్రమే నిర్వహిస్తాయి.

ఫ్రెంచి రక్షణ శాఖ ఈరోజున విడుదలచేసిన ఒక ప్రకటనలో కొన్ని తరగతుల పోలీస్ సేనలను పిలిపించటంలో వెంటనే అనేకసంచారక దళాలు లేవదీయడానికి పిలుకల్గినట్టు తెలుపబడింది.

ఈ రిజర్వ్ సైనికులలో ఎంతమంది పిలిపించారో తెలుపడానికి ఒక అధికారి నిరాకరించారు.

అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసిన సమాచారాన్నిబట్టి ఈ తరగతికి చెందిన సైనికులు సుమారు 20,000 మంది ఉన్నారు.

ఆకాశవాణి
బుధవారం, మే 21, 1958

హైదరాబాద్
405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్, కార్యక్రమ పరిచయం 7-00 తెలుగున వార్తలు 7-15 క్షణం ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి 7-45 కన్నడమున వార్తలు 8-00 ఉర్దూలో వార్తలు 8-15 తమిళంలో వార్తలు 8-30 కర్ణాటక సంగీతపాఠము 8-45 మహమ్మద్ ఖాన్ కళ్లా 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఘజల్ 12-50 మరాఠీలో వార్తలు 1-00 కన్నడమున కార్యక్రమము 1-30 శాస్త్రీయసంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 జాతీయ వార్తలు 6-15 గ్రామసీమ, కేవలేమిటి, అభ్యుదయ గేయము పులిచెట్లు (ప్రసంగము), దొంగలబాగోత్త (రూపకము), పారిశ్రామిక గృహనిర్మాణ ప్రణాళికలు (ప్రసంగము), ప్రకటనలు, ఫిల్లు పాటలు 7-00 తెలుగున వార్తలు 7-15 [illegible] వార్తలు శాస్త్రీయ సంగీతము 7-30 సాంప్రదాయ వింహావలోకనము; కవితాపఠనం శాస్త్రానుగుణ ప్రభావము (ప్రసంగం) 7-40 ఫిల్మ్ గీతాలు 8-00 తెలుగులో సమ్మ (విద్యవాటిక) 8-30 జాతీయ కార్యక్రమము 8-50 విశ్రాంతి సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 వేణువు: నిలయ విద్వాంసుడు 9-30 ధ్వని 10-15 వేణువు. నిలయ విద్వాంసుడు 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ
307.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగాలు 6-40 క్షణం 7-00 తెలుగున వార్తలు 7-15 క్షణం ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ వాద్య సంగీతము 1-30 సుగమ సంగీతము 1-50 హిందీలో వార్తలు 1-60 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 జాతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాంప్రదాయ వింహావలోకనము; కవితాపఠనం శాస్త్రానుగుణ ప్రభావము (ప్రసంగం) 7-40 ఫిల్మ్ గీతాలు 8-00 తెలుగులో సమ్మ (విద్యవాటిక) 8-30 జాతీయ కార్యక్రమము 8-50 విశ్రాంతి సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 వేణువు: నిలయ విద్వాంసుడు 9-30 ధ్వని 10-00 బొంబాయినుండి తెలుగు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర కేసరి వర్ధంతి
ఒక విజ్ఞప్తి

విజయవాడ, మే 19

"ప్రజా సేవ" సంపాదకులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

"1958 మే 20 వ తేదీ స్వర్గీయ ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరు ప్రకాశంగారి ప్రథమ వర్ధంతి.

"దేశం కోసం సర్వంత్యాగం చేసి, రాచాపు అర్థశతాబ్దిపాటు ఆంధ్ర ప్రజా హృదయాలపై రాజ్యం చేసిన ఆదేశ భక్తుని ప్రథమ వర్ధంతిని యావదాంధ్ర జాతి ఊరూరా, వాడవాడలా జరిపి అయన వీరస్మృతికి శ్రద్ధాంజలి సమర్పించడం సముచితం. రాజకీయ, వర్గ భేదాలు లేకుండా అన్ని పార్టీలవారు ఈ శ్రద్ధాంజలి సభలో పాల్గొనగలం. ఆంధ్రదేశంలో రాచాపు ప్రతి రాజకీయ వర్గంపై ఎంతో కొంత తన ప్రభావాన్ని ప్రసరింప జేసిన అయన విషయంలో మరింత సముచితం కాగలదు."

సిద్ధాపూర్ పాఠశాల వార్షికోత్సవం

రుద్రూరు, మే 18

బోధన కాలేజీ సిద్ధాపూర్ (ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవములు మే 8వ తేదీ నాడు లక్ష్మీచంద్ గారు జాతీయ పతాకము ఎగురవేయుటతో ప్రారంభించబడినవి. తదుపరి బహిరంగ సభకు లక్ష్మీచంద్ గారు అధ్యక్షత వహించిరి. బోధన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగారు ఉపన్యసించుచూ పాఠశాల అభివృద్ధికి గ్రామప్రజలు చేయు కృషిని, విద్యార్థుల కృషిని బోర్డు పరీక్షలలో నూటికి నూరుమంది విద్యార్థులు కృతార్థులు అగుటను కొనియాడారు. లక్ష్మీచంద్ గారు ఉపన్యసిస్తూ ఈ పాఠశాల ఇట్లే దినదినాభివృద్ధిగాంచాలని కోరారు. సభాధ్యక్షులు పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు. ఉపాధ్యాయుల వందన సమర్పణతో సభ ముగిసినది

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం
హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

19-5-1958 రామవారం

సన్నబియ్యము కొ॥	60-0-0	65-7-0
సన్నబియ్యం పా॥	65-7-0	8[illegible]-0-0
దొడ్డు బి॥	47-7-0	51-0-0
బి॥ అక్కుల్లు	55-4-0	55-0-0
19 వ నెంబరు	49-7-0	55-0-0
శరబతీలు	62-0-0	66-0-0
గోల్టెబియ్యము	46-0-0	47-0-0
జొన్నలు-శ్లాబి	84-0-0	86-8-0
" చట్టి	81-0-0	82-8-0
" పచ్చ	81-0-0	82-8-0
పసుపు	48-0-0	50-0-0
కందులు	47-4-0	50-4-0
ఎర్రకందులు బి॥	44-0-0	45-8-0
పప్పులు	66-0-0	68-0-0
మినుములు	53-8-0	55-0-0
పెసలు	84-10-0	---
శనగలు	39-14-0	40-14-0
శెనగపప్పు	84-8-0	—
శెనగలు	84-0-0	40-0-0
మిరప	150-0-0	175-0-0
చింతపండు	85-0-0	45-0-0
ఫిల్లిగడ్డ	10-0-0	11-12-0
పోడుగులు	60-0-0	64-4-0
ఎర్ర గోధుమలు	58-0-0	—
మక్క గోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	47-0-0	50-0-0
నువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిపలుకు చి॥	58-0-0	61-0-0
ఇలాతిపలుకు పె॥	86-0-0	88-0-0
ఆముదాలు	58-0-0	—
పత్తిగింజలు	29-8-0	30-0-0
నూనె 12 సేర్లు	15-9-0	16-10-0
కందిపప్పు పె॥	60-0-0	65-0-0
కందిపప్పు చి॥	55-1-0	60-0-0
మినప పప్పు	70-0-0	74-0-0
పెసర పప్పు	75-7-0	81-0-0
శనగ పప్పు	45-0-0	48-0-0
సిరశనగపప్పు	56-0-0	71-0-0
లంకపప్పు	46-0-0	47-0-0
ధనియాలు	58-4-0	60-0-0
యిలాతికాయ	60-0-0	81-0-0
గుంటూరుమిర్చి	165-0-0	175-0-0
సన్న అవాలు	16-0-0	
యెల్లిగడ్డ	7-8-0	9-0-0
దొడ్డుమిర్చి	150-0-0	190-0-0

దెబ్బడ భూమయ్య, నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు,
సిద్ధిఅంబర్ బజారు హైదరాబాద్-5
ఫోన్ నెం॥ 5230
19-5-1958

తేజాపు బంగారం	111-50
కిసాన్ మార్కు బిల్లలు	112-00
వెండి తు॥ 100 కి॥	198-00
వెండి తు॥ 1 కి॥	1-94
పళ్లెరాలు	74-00

పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య శాస్త్రంలో
లక్నోలో పునశ్చరణ తరగతులు

న్యూఢిల్లీ, మే 18

పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య శాస్త్రవిద్యార్థులకు ప్రయోజనార్థం లక్నోలోని కేంద్ర ఔషధ పరిశోధనా సంస్థలో యీ నెల 26 వ తేదీనుండి ఔషధ శాస్త్రంలో పునశ్చరణ తరగతులు నిర్వహించబడతాయి.

ఈ శిక్షణ తరగతులు ఆరు వారాల పాటు కొనసాగుతాయి. ఈ సంస్థలో యీ శిక్షణ పొందే విద్యార్థులు ఆఫీసర్లను వెంటబెట్టుకుని రావలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైనది.

ట్రాక్టర్ల సప్లయి

హైదరాబాద్, మే 19

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు అధికార హోదాత్పత్తి కార్యక్రమాల క్రింద 1958-59 సంవత్సరంలో అర్హులైనవారికు ట్రాక్టర్లను కొని సప్లయి చేసే పథకం క్రింద యంత్ర సామగ్రి ఖరీదుకుగాను రు 7 లక్షల ఋణం మంజూరు చేయడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది ఈ ఖర్చును ప్రభుత్వం కూడా మంజూరు చేసింది.

మంత్రుల పర్యటన

హైదరాబాదు, మే 19

హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ఈ నెల 27వ తేదీ ఉదయం 7 గంటలకు ఆక్కనపల్లి, శాంతూరు, నిజామాబాదు, నిజామాబాదు జిల్లాలతో పర్యటిస్తారు. తిరిగి అయన 15వ తేదీ ఉదయం 10-30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

హోం మంత్రి పర్యటన

హోం శాఖా మాన్యులు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు మే 28 వ తేదీ ఉ. 7 గంటలకు ఆక్కనపల్లి, శాంతూరు కోకట్, బీజారం, ఇంకా కొన్ని గ్రామాలు పర్యటించడానికి బయలుదేరుతారు. 30 వ తేదీ ఉ॥ 10-30 గంటలకు తిరిగి హైదరాబాదు చేరతారు

కోలు పద్ధతిపై ట్రాక్టర్లను కొని సప్లయి చేసే పథకం క్రింద యంత్ర సామగ్రి ఖరీదుకుగాను రు 7 లక్షల ఋణం మంజూరు చేయడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది ఈ ఖర్చును ప్రభుత్వం కూడా మంజూరు చేసింది.

త్వరలో ప్రారంభింపబడును
మీరా రెస్టారెంట్
డిలక్స్-ఎయిర్ కండిషన్
(వెజిటేరియన్ మాత్రమే)
నాంపల్లి, (సత్రం ప్రక్కన) హైదరాబాద్
ఎయిర్ కండిషన్‌కు అదనపు ఛార్జీలు లేవు రుచికరమైన, పుష్టి కరమైన ఆహారం, మర్యాదతో కూడిన సేవ, మీకు సంతృప్తి కల్గిస్తాయి.
(Jamsheed)

ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్
హైదరాబాదులో
అమెరికా సమాచార గ్రంథాలయంలో జరిపే
25 అమెరికన్ వర్ణ చిత్రాల, 8 భారతీయ
ఆధునిక లితోగ్రాఫుల ప్రదర్శనం
తిలకించటానికి ఎల్లరినీ ఆహ్వానిస్తున్నది.
ఈ ప

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, మే 19

ఆర్థిక శాఖ మాత్యులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు మే 23వ తేదీ ఉదయం 7 గంటలకు కారులో పరుగట్లు, విజయవాడలకు బయలుదేరారు. తిరిగి ఆయన 25 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదు చేరారు.

వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు మే 23వ తేదీ రాత్రి 7-40 గంటలకు గుంటకల్ మీదుగా రేణిగుంటకు ప్రయాణమై వెళతారు. అక్కడ నుండి వారు కారు మీద తిరుపతికు వెడతారు. పింఛ ప్రాజెక్టు స్థలం, రాయచోటి కడప ప్రాంతాలు సందర్శించి తిరిగి వారు 30 వ తేదీ ఉదయం 7-24 గంటలకు నగరానికి చేరతారు.

సహకార శాఖామాత్యులు శ్రీ మెహదీ నవాజ్ జంగ్‌గారు మే 21వ తేదీ ఉదయం 8-55 గంటలకు రైలులో గద్వాలకు బైలుదేరతారు. అదే రాత్రి గద్వాల నుండి తిరిగి హైదరాబాదుకు తిరుగు ప్రయాణం చేస్తారు.

సెంట్రల్ రైల్వే

రైళ్ళ సమయాలలో మార్పులు

సెంట్రల్ రైల్వేలో 1958 అక్టోబరు 1వ తేదీ నుంచి అమలులోకి తీసుకురాబడే రైళ్ల రాకపోకల సమయాలలో మార్పులకు సంబంధించి ప్రజలలో ఎవరైనా ఏ సలహాలైనా ఇవ్వదలచినట్లయితే, అట్టి సలహాలను చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, బొంబాయి. విటి.వారికి, తమతమ డివిజన్ల డివిజనల్ సూపరింటెండెంట్‌కు 1958 మే 31వ తేదీలోపున అందునట్లు పంపాలి. ఉత్తరాలు మరియు లేక కవర్లమీద టైమ్-టేబుల్ సజెషన్స్ అని స్పష్టంగా వ్రాయాలి.

సికింద్రాబాద్ ప్రాంతపుసరఫరా రైళ్లవిషయాలలో ఇట్టి సలహాలను, డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికి పంపాలి

సంక్షిప్త వారలు

క్రీస్తు పూర్వం 2000 ఏళ్ళ నాటి గుణకార యంత్రాలు

వాషింగ్టన్, మే 16

అమెరికన్ ప్రజల జీవన ప్రమాణం పెంపొందించటానికిగాను పరిశోధనలకు, పరిశోధన ఫలితాలను సాంకేతికంగా ఆచరణలో పెట్టటానికి అమెరికన్ పేటెంట్ విధానం ఎట్లా తోడ్పడుతున్నది చూపే ప్రదర్శనం ఒకదానిని ప్రస్తుతం అమెరికా వాణిజ్యశాఖ నడుపుతున్నది. ఈ ప్రదర్శనంలో పాలిథిన్ పట్లు, తదితర విమానాలు, అవుట్ బోర్డు మోటార్లు, వాటికి సంబంధించిన పరికరాలు. అనేకరకాల సాగితం వస్తువులు, హృదయకోశ శస్త్ర చికిత్సలో ఉపయోగించే సున్నితమైన పరికరమొకటి ఇట్లా అనేకరకాలున్నవి క్రీస్తు పూర్వం 2000 సంవత్సరాలనాటి గుణకార యంత్రం మొదలుకొని నేటి ఉపగ్రహ జాడలు కనిపెట్టే ఎలక్ట్రానిక్ కంప్యూటర్ వరకు ఈ యంత్రాలను వరుస క్రమంలో ఈ ప్రదర్శనంలో చూడవచ్చును. అమెరికన్ పేటెంట్ ఆఫీసు 168 సంవత్సరాలుగా పని చేస్తున్నది.

పశు వ్యాధుల గోష్ఠి

టెహరాన్, మే 16

టెహరాన్ సమీపానగలరజీసంస్థలో బాగ్దాద్ పాస్టు పాంత పశు వ్యాధుల గోష్ఠి జరిగింది ఈ గోష్ఠిలో పశు వ్యాధులనుగురించినశాస్త్ర పరిశోధన శాలలు ఒక డజనుదాకా చదివారు. ఈ గోష్ఠి సందర్భంలో పశు వ్యాధి నివారణ పద్ధతులు ప్రయోగాత్మకంగా చూపబడినవి. బుధవారంతో ఈ గోష్ఠి ముగిసింది.

నరాల శస్త్ర చికిత్స గోష్ఠి

న్యూయార్క్, మే 16

న్యూయార్కులో జరుగుతున్న నరాల శస్త్ర చికిత్స (న్యూరోసర్జరీ) గోష్ఠికి అమెరికా నుంచి, ఇతర దేశాల నుంచి మొత్తం 500 మంది డాక్టర్లు హాజరౌవుతున్నారు. ఈ గోష్ఠి న్యూయార్కు విశ్వ విద్యాలయం కాలూకు కెత్‌వ్యూ మెడికల్ సెంటర్ వద్ద జరుగుతున్నది ఎవ్వరీ ఎలిజబెత్ కెనీ ధర్మ సంస్థ దాని అనుబంధ సంస్థ అయిన అమెరికన్ దీర్ఘ వ్యాధుల అసుపత్రి ఈ గోష్ఠి ఏర్పాటు చేసినది.

అరకు లోయలో గవర్నర్ సాచార్

హైదరాబాద్, మే 19

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ కె. కె. సాచార్‌గారు మే 12 వ తేదీన అరకు లోయకేగి ఇన్స్పెక్షన్ బంగళాలో మకాం చేశారు శ్రీమతి లలితా సాచార్, యిద్దరాగ్ని మిలిటరీ కార్యదర్శి విశేందర్ ప్రభాస్‌గార్లు కూడా గవర్నరు వెంట వెళ్ళారు:

19 వ తేదీన అరకులోయ ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని గవర్నరుగారు తిలకించారు. సింధీ ఎద్దుల పెంపకం, కోళ్ళ పెంపకం కేంద్రం, వడంగం, కమ్మరి శిక్షణ కేంద్రాలు ఆయనకు చూపించబడినవి.

ప్రభుత్వ హిల్ ఎలిమెంటరీ పాఠశాలలో శ్రీమతి సాచార్‌గారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

జిల్లా కలెక్టరు శ్రీ రామారావు మొదలగువారు వెంటరాగా, గవర్నరుగారు అరకు గ్రామం పందర్శించారు, అక్కడ వారికి గిరిజనులు బ్రహ్మాండంగా స్వాగతం ఇచ్చారు.

కమ్యూనిటీ హాలుకు గవర్నరుగారు శంకుస్థాపనం చేశారు. యీ హాలు నిర్మాణానికి ప్రజలు వెయ్యి రూపాయలు విరాళ మిచ్చారు. ప్రభుత్వం మూడు వేలు ఖర్చు చేసింది. గ్రామస్థులను ఉద్యోగిస్తూ, గ్రామీణ ప్రజల ఆర్థికాభ్యున్నతి పథకాల నిర్వహణ ప్రయత్నాలు విజయవంతం చేయటానికి ప్రజలందరూ సహకరించాలని గవర్నరుగారు కోరారు. గ్రామస్థులు దింస నృత్యం ప్రదర్శించారు. ఈ నృత్యంలో స్థానిక గిరిజన ప్రజల్లో 80 శాతం పాల్గొన్నారు. ప్రదర్శనాన్ని చూసి గవర్నరుగారు, శ్రీమతి సాచార్ గారూచాలా మెచ్చుకొన్నారు గవర్నరుగారు ప్రదర్శకులకు రు. 25 లు బహుమతిగా యిచ్చారు.

భూసార పరిరక్షణ కార్యక్రమాలను తిలకించిన అనంతరం గవర్నరుగారు తమ మకాంకు తిరిగి వచ్చారు.

అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ సమాచారం

టోక్యో, మే 16

ఈ వారం టోక్యోలో జరిగిన అంతర్జాతీయఒలంపిక్ కమిటీలో జపాను చక్రవర్తి హిరోహిటో ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కమిటీలో దాని అధ్యక్షుడు ఎవరీ బ్రండేజ్ (అమెరికా) ప్రసంగిస్తూ క్రీడలు వాటి నిరాడంబరత్వాన్ని, ప్రతిష్ఠ మూలోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. క్రీడలు మరీ పెద్దవై, వ్యయపూరితమై పోతున్నవనీ. దీనికి విరుగుడు ఆలోచించక పోతే ప్రసిద్ధ అంతర్జాతీయ పౌత్సాహిక క్రీడలు సర్కసుల లాగా అయిపోవచ్చునని అన్నారు.

అన్నిటినీ మించిన కొత్త ఇంధనం

నయాగరాఫాల్స్ న్యూయార్క్, మే 16

అత్యంత శక్తి నిస్తూ మండేఇంధనాలను తయారు చేసే ఫ్యాక్టరీ ఇక్కడ పనిచెయ్యటం ప్రారంభించింది. స్వేచ్ఛా ప్రపంచంలో వీటిని తయారు చేసే మొదటి ఫ్యాక్టరీ ఇదే, ఈ ఇంధనాలను ఉపయోగించినట్లయితే జెట్, రాకెట్ ఇంజన్లు ఇప్పటికంటే ఉత్తమంగా పని చేస్తాయి. ఫ్యాక్టరీని ఇక్కడకు సమీపంగా ఉన్న మోడల్ సిటీలో నిర్మించారు. వెంటగన్‌లో (వాషింగ్టన్) ఉన్న నౌకా మంత్రి కార్యాలయం నుంచి మీట నొక్కి, ఈ యంత్రాలయ ప్రారంభోత్సవం జరిపారు. అనేక పరిశోధనల ఫలితంగా తయారైన ఒక ఇంధనాన్ని దీనిలోతయారుచేస్తున్నారు. ఇది బోరాన్, హైడ్రోజన్, ఇంకా ఇతర రసాయనాల మిశ్రమం బోరాన్ మిశ్రమ ఇంధనం, ప్రస్తుతం జెట్ ఇంధనాలవలె కాక, చాలా ఎత్తుకు వెళ్ళినప్పుడు కాలుతుంది. అందుచేత, భవిష్యత్తులో దానిని ఉపయోగించే విమానాలు, క్షిపణులు ఉత్తమంగా పనిచేయగలవు.

పసిఫిక్ సముద్రంలో కొత్తగా పైకిలేచివస్తున్న నేల

వాషింగ్టన్, మే 16

అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర కార్యక్రమంలో పాల్గొంటున్న రెండు అమెరికన్ నౌకలలోనిశాస్త్రవేత్తలు, పసిఫిక్ సముద్రంగర్భం అడుగున భూమిలోపల సుమారు ఒక పర్వత శ్రేణిపొడవునా తగినంత వెడల్పైకి అన్నతున్నది. కనుగొన్నారు దానిని బట్టి అక్కడ కొత్తగా నేలపైకి లేస్తున్నట్లు సూచనకనుపడుతున్నదని తెలిపారు. ఈ పర్వత శ్రేణి పొడవు సుమారు 8500 మైళ్ళు; వెడల్పు సుమారు 200 మైళ్ళు ఉన్నదట. ఇది మధ్య అమెరికాలో ప్రారంభమై క్రమేణా ఉత్తరంగా వ్యాపించిన శ్రేణి. కొత్త నేలపైకిరావటం లేదనప్పుడు రెండు తగ్గు పర్వతాల దీవులు ఏర్పడుతూనే ఉంటున్నారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor: K. S. Subrahmanyam.

అనకాపల్లిలో తుపాను బీభత్సం

ముగ్గురి మరణం, 20 మందికి గాయాలు

హైదరాబాద్, మే 19

విశాఖపట్టణం జిల్లాలోని అనకాపల్లి లో నిన్నటిరోజు ప్రచండమైన తుపాను చెలరేగిన ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు, 20 మంది గాయపడినట్లు నేడిక్కడకు అధికారికార్యాలయానికి అందిన వార్తల వల్ల తెలియవచ్చినది.

ఈ ప్రాణనష్టమే గాకుండా అనేక చెట్లు కూలిపోయినవట ఇంటి కప్పులు కూడా అనేకం ఎగిరి పోయినవి.

సముద్రపు అడుగు నేల పరిశోధన

భూభౌతిక సంవత్సర కార్యక్రమంలో భాగంగా అమెరికన్ నౌకల కృషి

త్వరలో రెండు నౌకలు హిందూమహా సముద్రంలో అసాధారణమైన పనులు చేయబోతున్నవి

వీటిలో ఒకటి కెపి నౌక (దీని పేరు అట్లాంటిస్.) ప్రస్తుతం ఎర్ర సముద్రంలో ఉన్నది. ఈ నౌక కదలకుండా ఒకే చోట నిలచి ఉంటుంది. రెండవది స్క్రూనర్ నౌక (దీని పేరు 'వీమా') ఇదితొలి నౌకకు సూటిగా ప్రేలుడు వస్తువులు పేల్చుకుంటూ దానికి అభిముఖంగా పయనిస్తున్నది బ్రహ్మాండంగా పైకి ఎగురుతుంటవి.

ఇదంతా చూస్తుంటే ఏదో యుద్ధమా అన్నట్లు తికిగొల్పుతుంది కాని ఇది యుద్ధమూ కాదు, ఇవి యుద్ధనౌకలూ కావు. ఇది శాంతియుత విజ్ఞాన పరిశోధన కార్యక్రమం.

అంతర్జాతీయ భూభౌతిక విజ్ఞాన సంవత్సరం కాలూకు అమెరికా నేషనల్ కమిటీవారి నౌకలు రెండు ఈ వేసవిలో ఎర్ర సముద్రం, మధ్య ధరా సముద్రం, హిందూమహా సముద్రం అడుగు భాగాలలో పరిశోధనలు జరుపనున్నవి. దీనితో భూభౌతిక సంవత్సరం తలపెట్టిన విజ్ఞాన అన్వేషణ కృషి అటు పైకి వభోత రాళంచాళ, ఇటు క్రింద అగాధ సముద్రాల అడుగు భాగాల దాకా విస్తరించివట్టిదవుతుంది

అట్లాంటిస్ నౌక ప్రస్తుతం మధ్యధరా సముద్రంలో అలెగ్జాండ్రియా దిశగా వెళ్ళుతున్నది. అక్కడి నుంచి హిందూమహాసముద్రం లోకి వెళ్ళి అక్కడ వీమానౌకతో భూభౌతిక సంవత్సర పరిశోధనకృషి జరుపనున్నది ఈ పరిశోధన హిందూ మహాసముద్రంలో సేషెల్సు దీవుల సమీపాన జరుగుతుంది.

ఈ పరిశోధనల వల్ల ఈ సముద్రాల అడుగు భాగాల ఆకారం, ఎలా ఉన్నది, అది ఎలా ఏర్పడింది. అడుగుమట్టం మీద నీటి ప్రవాహాలు అక్కడ ఉండే చేపలు, ఏక కణ జీవాలు యుగయుగాలుగా నీటి అడుగున పేరుకొన్న మస్టు (సెడిమెంట్) లో ఏర్పడ్డ పొరలు మొదలగు వాటిని గురించి అధికతర సమాచారం లభిస్తుంది. ఈ మస్టు పొరలను బట్టి ఆయా కాలాలలో ఉన్న పరిస్థితులు, ఇంకా అనేక రకాల సమాచారము లభిస్తుంది.

అట్లాంటిస్‌లోను, వీమాలోనూ కూడా భూకంపన వేగం రికార్డు చేయటానికి, నీట అడుగున ఫొటోలుతీయటానికి, నీటిఅడుగున నేలమట్టి నమూనాలు పెకిలిసుకురావటానికి కావలసిన పరికరాలు అమర్చారు. లోతున ఉండేనీటి నమూనాలు కూడా పైకితెచ్చే ఏర్పాటు నీటిల్లో ఉన్నది. లోతునీటిలోఉరిగే రసాయనిక ప్రక్రియనుగురించి తెలుసుకోటానికి రేడియోధార్మిక పదార్థాలతో పరిశీలించటానికి ఈ నమూనాలు ఉపకరిస్తవి

ఈ శాస్త్రవేత్తలు చేసేకృషిలో భూకంపనధ్వనుల సమాచారం అద్భుతమైనది కావచ్చును. ఒక నౌక కదలకుండాఉండి ఉంటుంది. రెండవనౌక దాని ఎదురుగా వస్తూ నిర్దిష్ట సమయాలలో ప్రేలుడు పదార్థాలు జారవిడుస్తూ ఉంటుంది. ఈ ప్రేలుడు పదార్థాలు లోనుకు పంపబడతవి. అవి నీటి అడుగు మస్టులో లేదా నీట అడుగున ఉండే కొండలకు పోక్ తరంగాలను పంపుతాయి. ఈ తరంగాలు లోనుకపోయి గట్టి పదార్థానికి దెనికయినా ఢీకొనగానే అవి తిరిగి వెనుకకు తన్నుతవి. కదలకుండా ఉండే నౌకలోని సున్నిత పరికరాలు దీనిని రికార్డు చేస్తుంటవి ఇందువల్ల కలిగే ఫలితాలను బట్టి సముద్రపు అడుగు నేల ఆకారం, నిర్మాణాలు, దాని మందం తెలియవస్తవి.

లోతునీటి ఫొటో గ్రాఫులవల్ల సముద్రపు అడుగు నెలరీతి, నేల ఆకారం, లోతునీటి ప్రవాహాలు గురించిన సమాచారం తెలుస్తుంది. ఒక పెద్ద కెమెరా నీట అడుగుకు పంపుతారు. ఇందులో ఆటోమాటిక్ లైటింగ్ ఏర్పాటు ఉంటుంది. నౌకలో నుంచి ఈ కెమెరా స్విచ్ నొక్కుతారు. ఈ

ఉత్తర లెబనాన్‌లో పోటీ ప్రభుత్వ స్థాపన

కల్లోలిత ప్రాంతాలలో ప్రజా కమిటీల ఏర్పాటు

కైరో, మే 19

లెబనాన్ ఉత్తరభాగంలో పోటీ ప్రభుత్వం ఒకటి స్థాపించబడినట్లు నేడిక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

లెబనాన్ ఉత్తర భాగంలో పరిస్థితులు విషమించాయనీ, అధ్యక్షుడు శ్రీ చమూన్ అధికారం నాగటు లేదనీ పోటీ ప్రభుత్వం ప్రజా వ్యవహారాలను నిర్వహిస్తున్నదనీ ఇక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది పశ్చిమ రాజ్యాల అండదండలు గల అధ్యక్షుడు చమూన్ అధికారాన్ని నిర్లక్ష్యం చేసి ఆ ప్రాంతాలలో ప్రజా సంఘాలు స్థాపించబడుతున్నాయనీ, పోటీ ప్రభుత్వానికి సహకారం తెలపస్తున్నారన్న అనుమానంపై ఇద్దరు వ్యక్తులు ఉరితీయబడ్డారనీ తెలుస్తున్నది.

పరిస్థితులు తీవ్ర రూపం ధరిస్తున్న ప్రస్తుత పరిస్థితి సమయంలో ఆయుధాలకొరకు లెబనాన్ ప్రభుత్వం పశ్చిమ రాజ్యాలను అభ్యర్థించినట్లు తెలుస్తున్నది. విదేశ ఆయుధాలు లెబనాన్ చేరటమే జరిగితే ఉద్యమ నిర్వాహకులకు సహాయం చేయటానికిగాను "అరబ్ వలంటీర్ దళ" మొకటి నిర్వహించబడటం తథ్యమని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

లెబనాన్ ప్రభుత్వానికి ఆయుధాలను సప్లయి చేయగలమని బ్రిటన్, అమెరికాలు ప్రకటించడం లెబనాన్‌తో పశ్చిమ రాజ్యాలు జోక్యం కలుగచేసుకొన్నట్లయితే దారుణ ఫలితాలు సంభవించగలవని రిపబ్లిక్ చేయటం ఇక్కడ రాజకీయ వర్గాలకు అందోళన కలిగిస్తున్నది. ప్రాక్ పశ్చిమ రాజ్యాల ప్రకటనలు పరిస్థితిని సమాదధూయిష్టంగా చేసినవనీ, ఉభయ పక్షాల కయ్యాలకు లెబనాన్ స్థావరం కాగల దేమోననీ పై వర్గాలు అందోళన చెందుతున్నాయి.

లెబనాన్‌తో పశ్చిమ రాజ్యాలు జోక్యం కలిగించుకొనకుండా చేసే ఉద్దేశ్యంతో రష్యా తన నౌకాబలాన్ని సంసిద్ధం చేస్తున్నట్లు గూఢ చారుల వల్ల ఇక్కడ తెలుస్తున్నది. లెబనాన్‌లోని బ్రిటిష్ పౌరుల స్వదేశం చేర్చే పాటులో బ్రిటిష్ నౌకాదళానికి తెందిన యుద్ధ నౌకలు ఈస్టర్న్ మెడిటరేనియన్ ప్రాంతానికి ప్రయాణమైనవి అమెరికన్లను స్వదేశానికి చేర్చటానికై అమెరికా విమానాలుకూడా సన్నాహమౌతున్నది

సిరియా సరిహద్దు ప్రాంతాలలో టర్కిష్ బలాలు తిరుగాడుతున్నట్లు కూడా వార్తలు చేరుతున్నవి. సరిహద్దు కాల్పులలో ఒక సిరియన్ సైనికుడు టర్కీ సైనికులచే చంపివేయబడినట్లు తెలుస్తున్నది.

అరబ్ రిపబ్లిక్‌కు చెందిన 1628మంది వ్యక్తులను లెబనాన్ నుండి ప్రభుత్వం తిమి వెసినా, పొరుగు అరబ్ రాజ్యం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనరాదన్న విధానాన్ని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అనుసరిస్తున్నట్లు ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తున్నది. లెబనాన్‌లోని కల్లోలాలకుఅరబ్ రిపబ్లిక్‌కు జోక్యము సక్కట్టు చేయబడిన ఆరోపణలను పై వర్గాలు తీవ్రంగా ఖండించాయి. గత వారం వెలువడిన నాసర్-క్రుశ్చేవ్‌ల ప్రకటనలో లెబనాన్ ప్రస్తావన లేకపోవటం లెబనాన్ క్లిష్ట పరిస్థితులలో జోక్యంచేసుకొనరాదన్న నాసర్ దృక్పథం వెల్లడౌతున్నదని పై వర్గాల వారు అంటున్నారు.

నూన్ అప్పీలు

(1వ పేజీ తరువాయి)

మూర్తి షబీర్ అహ్మద్ సూచించిన విధంగా తనపై సివిల్, క్రిమినల్ తర్యలు తీసుకొనకుండా 'స్టే' ఇవ్వించాలని శ్రీ నూన్ మరొక పిటిషన్ పెట్టుకొన్నాడు. తనకు సంబంధించిన అంశాలు ఉన్నంతవరకు తీర్పులోని భాగాన్ని పత్రికలవారికి గాని, ఇతర వ్యక్తులకు ఇవ్వకుండా పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టుకు ఉత్తరువులివ్వవలసినదని కూడా శ్రీ నూన్ పిటిషన్‌లో అర్థించారు.

శ్రీ నూన్‌పై ఇంతవరకు సివిల్, క్రిమినల్ తర్యలు తీసుకొన బడలేదు గనుక నిబంధనల చేయించవలసిన దేమీ లేదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ మునీర్ అన్నారు శ్రీ నూన్ పై కిమీరుక్కులు ప్రాయబడిన భాగాన్నిమట్టుకు పత్రికలవారికి, ఇతర వ్యక్తులకు ఇవ్వ వద్దని ఆయన పశ్చిమ పాకిస్తాన్ కోర్టుకు ఉత్తరువులు జారీచేశాడు.

చరిత్రకారుని మృతి

కలకత్తా, మే 19

సుప్రసిద్ధ చరిత్రకారుడు శ్రీ జదునాథసర్కార్ స్వర్గ అస్వస్థత అనంతరం నేటి రాత్రి ఇక్కడ మరణించారు

పంజాబ్ ముఖ్యమంత్రికి తాఖీదు

(1వ పేజీ తరువాయి)

శేసును ఉపసంహరించటం 'అక్రమమే' అని కోర్టువారు అన్నారు.

చేనేత వారోత్సవాల సందర్భంగా భారత ప్రభుత్వం గాంధీచేసిన రిజిటును టెక్స్‌టైల్ అధికారులు తనిఖీచేశారన్న ఆరోపణలో సత్యం ఉన్నట్టు తోస్తున్నదని కూడా కోర్టువారు అన్నారు.

కెమెరాలో ఫిల్ములు కడిగి తయారు చేసినప్పుడు వాటిమీద సముద్రపుటడుగు నేలపైగల అరల ప్రతిబింబాలఫొటోలు కన్పిస్తాయి. వీటిని బట్టి క్రింది మట్టాలలో నీటి ప్రవాహాలు ఏదిక్కుగా ఎంత వరకు ప్రవహిస్తుండేవి తెలుసుకోవచ్చును. ఇసుక బెడ్ మీద అరలు గాలివాలును చూపినట్లే ఇవి చూపుతవి అయితే దీని అంతటివల్ల ప్రయోజనమేమిటి? భూభౌతిక సంవత్సరం అమెరికా జాతీయ సంఘం ప్రతినిధి ఒకరు దీని గురించి చెబుతూ ఒకదేశ సరిహద్దు వద్దగల నీటిని గురించిన సమాచారం ఇతరులకు ఎంతో ఉపయోగకరమగుతుంది న్నారు ఉదాహరణకు మత్స్యకారులు ఉన్నారనుకోండి వారు చేపలు పట్టే ప్రాంతంలో లోతునీటిని గురించి ఎక్కువ సమాచారం తెలిస్తే వారికంతో ప్రయోజనకారి అవుతుంది.

అయితే ఇంకా విశాల దృష్టితో ఆలోచిస్తే మానవుడు తాను నివసించే ప్రపంచం గురించి ఎంత ఎక్కువ తెలుసుకో గల్గితే మానవకోటికి అందువల్ల అంత ప్రయోజనం కలుగుతుందని శాస్త్రజ్ఞులు అంటుంటారు

ట్రాక్టర్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి 37 లక్షల రుణం

హైదరాబాద్, మే 19

1958-59 అధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని వ్యవసాయదారులకు ట్రాక్టర్లు కొని ఇవ్వటానికిగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్లానింగ్ కమిషన్ 7లక్షల రూపాయల అప్పు మంజూరు చేసినది.

బియ్యం ఉత్పత్తి తగ్గుదల

న్యూఢిల్లీ మే 19

బియ్యం ఉత్పత్తి ఎక్కువ పడిపోతున్నట్టు ఇటీవలి అంచనాలవల్ల తెలుస్తున్నది.

1956-57తో పోల్చిచూస్తే, 1957-58లో వరి ఉత్పత్తిలో 3.5 మిలియన్ టన్నుల తరుగుదల ఉన్నట్టు తెలుస్తున్నది.

విజయవంతమైన 6వ సంయుక్తవారం

పొట్టలూరి బ్రదర్సు వారి... శోభ

అరకతేరి...ఎన్.టి.రామారావు...రాజసులొలకన... మల్లాదుల... రేలంగి...

సాగర్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6, 9-30 — ఆటలసమయాలు: 8-15, 4-45

మార్కండేయ వరంగల్

(Cima)

23-5-58 న బ్రహ్మాండమైన విడుదల!

Triple Role

సూపర్ పిక్చర్స్ వారి

నయా పైసా

జానీవాకర్, చాంద్ ఉస్మానీ, అగా, కృష్ణకుమారి, మీనా, శుక్రుకుమార్, కాంచనమాల, బాబూరాజే ముంతాజ్ అలీ, నాదిరా ఇత్యాదులు

నిర్మాత, దర్శకుడు: అస్వీ — సంగీతం: ఎస్. మొహిందర్

జిమరుడ్ హైదరాబాద్ — ప్లాజా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 — శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: 3-30, 6-30, 9-30

గమనిక: సోమవారం నుంచి గురువారం వరకు మాత్రం జిమరుడ్ మహాల్‌లో 3-30 ప్రత్యేక మ్యాటినీ గలదు

Trupix — మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్



ఉషా

16" ఆసిలేటింగ్

టేబుల్ ఫాన్

తక్కువ ఖర్చుతో చిరకాలం మన్నే అందమైన ఎ.సి. కపాసిటర్ నమూనా

తయారుచేయువారు:

డి జే ఇంజనీరింగ్ వర్క్స్ లి., కలకత్తా.

సోల్ ఏజంట్లు: నథూలాల్ జీ

గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ (ఫోన్: 5118)

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: (0416)

శుక్రవారం 23-5-58 న బ్రహ్మాండమైన విడుదల!

తెలుగు తెరకై తొలుగులో నిర్మించబడిన, మన పురాణాల లోని సువర్ణాంకం

నాగిరెడ్డి ప్రొడక్షన్స్‌వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం (తెలుగు!)

తారాగణం: శ్రీరంజని, సంధ్య, హేమలత, అనసూర్యాదేవి, రాజశ్రీ, ముక్కామల, కాంతారావు, టి.వి. చంద్రకళ

దర్శకత్వం: ఆచార్య — సంగీత: ఇళయరాజా

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్ — లక్ష్మీ వరంగల్

(Trupix) — మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 12వ సంయుక్త వారం!

ఉభయనగర ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న ఏకైక చిత్రం

వి. వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారి

* చెంచులక్ష్మి *

అంజలి, నాగేశ్వరరావు, ఎస్. వీరంగారావు, రేలంగి, బాలకృష్ణ

దీపక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్ — రాజరాజేశ్వరి వరంగల్

(CIMA) — ఆటల సమయాలు: 6-15, 9-30 — నవయుగ రిలీజ్

నేడే చూడండి! — నేడే చూడండి!

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ సమర్పించు

"శివకామి" వారి

వీర ఖడ్గము

[తెలుగు]

దర్శకత్వం: రామన్న — పాటలు: ఆరుద్ర

ఎమ్. జి. రామచంద్రన్, టి.ఆర్. జి.ఆర్, సరోజ, బాలయ్య, చంద్రబాబు, సరోజ,

కమల్ హైదరాబాదు

ఆటల సమయాలు: 6-

(Trupix) — చక్రమిం